## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.



APTEL /25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

గుంటూరు సంపుటి : 02 సంచిక : 243 మంగళవారం 12- 05 - 2026 పేజిలు : 4 వెల. 2/-








## తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన తొలి రోజే

# రాజకీయ వివాదం

**మే 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన తొలి రోజే రాజకీయ వివాదం చెలరేగింది. చెన్నైలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన విజయ్ ప్రమాణ స్వీకార వేడుకలో తమిళ తల్లి గీతం 'తమిళ్ తాయ్ వాళుత్తు'కు ప్రాధాన్యం తగ్గించారని ప్రతిపక్షాలు, సామాజిక వర్గాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. పాటలను ఆలపించిన క్రమంపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎం. వీరపాండియన్ విమర్శలు చేశారు

విజయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మొదట 'వందేమాతరం', ఆ తర్వాత జాతీయ గీతం 'జన గణ మన', చివరగా 'తమిళ్ తాయ్ వాళుత్తు' పాటను వినిపించారు. సాధారణంగా ఎన్నో ఏళ్లుగా తమిళనాడు ప్రభుత్వ కార్యక్రమాలు 'తమిళ్ తాయ్ వాళుత్తు'తో ప్రారంభమై, జాతీయ గీతం 'జన గణ మన'తో ముగుస్తాయి. విజయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఈ క్రమం మారడంతో వివాదం మొదలైంది. తమిళ గౌరవాన్ని ప్రతిబింబించే 'తమిళ్ తాయ్ వాళుత్తు'కి ప్రభుత్వ కార్యక్రమాల్లో



మొదటి స్థానం ఉండాలని వీరపాండియన్ అన్నారుతమిళ తల్లి గీతానికి ప్రాధాన్యం తగ్గించడంపై టీవీకే పార్టీ ప్రధాన కార్యదర్శి ఆథవ్ అర్జున కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం గవర్నర్ కార్యాలయం ఇలా మార్చిందని, ఇది సరికాదని అన్నారు. ఈ కొత్త పద్ధతి తమిళనాడుకు తగనిదని, తమ ప్రభుత్వ కార్యక్రమాల్లో ముందుగా తమిళ తల్లి గీతమే వినిపిస్తుందని చెప్పారు.

## సోమనాథ్ అమృత్ మహోత్సవములో ప్రధాని మోదీ

# శక్తివంతమైన సందేశం...

**గాంధీనగర్, మే 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** చారిత్రక సోమనాథ్ ఆలయం పునర్నిర్మాణం జరిగి 75 వసంతాలయిన సందర్భంగా గుజరాత్‌లోని గిర్ సోమనాథ్ జిల్లాలో నిర్వహించిన సోమనాథ్ అమృత్ మహోత్సవ్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారంనాడు పాల్గొన్నారు. 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి శక్తిమంతమైన సందేశం ఇచ్చారు. పోఖ్రాన్ అణుపరీక్షలను గుర్తుచేస్తూ భారతదేశ దృఢమైన రాజకీయ సంకల్పానికి ఇది ప్రతీక అని చెప్పారు. ప్రపంచంలోని ఏ శక్తీ భారతదేశాన్ని తలవంచేలా కానీ, అణిచివేయడం కానీ చేయలేదని స్పష్టం చేశారు.

జాతి ప్రయోజనాలే సుప్రీం. ఎలాంటి ఒత్తిళ్లు మన సంకల్పాన్ని నీరుగార్చలేవు' అని మోదీ పేర్కొన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నాయకత్వంలో భారతదేశం ఎలాంటి అంతర్జాతీయ ఒత్తిళ్లను కూడా లెక్కచేయలేదని, జాతీయ ప్రయోజనాలకే ఎప్పుడూ తొలి ప్రాధ్యానం ఉంటుందని చెప్పారు. సోమనాథ్ ఒక ఆలయం మాత్రమే కాదని దేశ దృఢ సంకల్పానికి ప్రతీక అని అభివర్ణించారు. సర్దార్ పటేల్ విజన్‌ను గుర్తుచేశారు. ధ్వంసం నుంచి నవనిర్మాణం వరకూ సోమనాథ్ జర్నీ చెక్కుచెదరని నాగరికతను ప్రతిబింబిస్తుందని చెప్పారు. సోమనాథ్ అమృత్ పర్వ్ కేవలం ఒక పండుగ కాదని, రాబోయే వెయ్యేళ్లు భారతదేశానికి స్ఫూర్తి అని చెప్పారు. సోమనాథ్ ఆలయంలో వేదమంత్రాల మధ్య అభిషేకం, ధ్వజ పూజ, మహాపూజలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమనాథ్ ఆలయం వద్ద భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. **మెగా రోడ్ షో** దీనికి ముందు, ప్రధానమంత్రి



హెలిప్యాడ్ నుంచి వీర్ హమీర్జీ సర్కిల్ వరకూ రోడ్‌షోలో పాల్గొన్నారు. సుమారు 1.5 కిలోమీటర్ల మేర జరిగిన ఈ రోడ్‌షోలో వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు. జెండాలు ఊపుతూ, నినాదాలు చేస్తూ సంప్రదాయ నృత్యాలతో దారిపొడవునా ప్రధానికి సాదర స్వాగతం పలికారు. కాగా, సోమనాథ్ ఆలయ ప్రాభవాన్ని గుర్తుచేస్తూ స్మారక స్టాంపు, నాణేన్ని ఈ ఉత్సవాల్లో ప్రధాని విడుదల చేశారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, ఉపముఖ్యమంత్రి హర్ష్ సంఘ్వి, తదితర నేతలు ప్రధానిని సన్మానించారు.

## ఏపీని కరవు రహితంగా మార్చడంలో పోలవరం

# కీలకం:



**న్యూఢిల్లీ, మే 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పోలవరం ప్రాజెక్ట్ 2027 జూన్ నాటికి పూర్తవుతుందని ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఈ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేయనున్నారని వెల్లడించారు. సోమవారం కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. గంటపాటు సాగిన సమావేశంలో పోలవరం ప్రాజెక్ట్ సహా రాష్ట్రంలోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంపై మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడుతూ.. పీపీఏ, సీడబ్ల్యూసీ నిర్దేశించిన గడువు ప్రకారం 2027 నాటికి ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తామని కేంద్ర మంత్రి స్పష్టం చేసినట్లు చెప్పారు. ఏపీని కరవు రహిత రాష్ట్రంగా మార్చడంలో పోలవరం కీలకమని మంత్రి తెలిపారు. వైసీపీ పాలనలో పోలవరం ప్రాజెక్ట్‌ను ప్రశ్నార్థకం చేశారని విమర్శించారు. పోలవరం సివిల్ వర్క్స్, ఆర్ అండ్ ఆర్ అంశాలను కేంద్ర మంత్రికి వివరించామన్నారు. తొలి దశలో 41.15 మీటర్ల ఎత్తుకు నీటిని నిల్వ చేసేందుకు అవసరమైన నిర్మాణాలు పూర్తి చేయడంలో కేంద్రం సహకరించాలని ముఖ్యమంత్రి కోరారన్నారు. గత ఏప్రిల్ నాటికి కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తయిందని తెలిపారు.

2 లో

# క్వాంటమ్ వ్యాలీ విజన్‌తో ముందుకు ఏపీ..

**అమరావతి, మే 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా శాస్త్రవేత్తలు, ఇన్నోవేటర్లు, యువతకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. పోఖ్రాన్ విజయంతో భారతదేశ సాంకేతిక సామర్థ్యం ప్రపంచానికి చాటిందని పేర్కొన్నారు. జ్ఞానం, పరిశోధన, ఆవిష్కరణల ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం పోస్టు పెట్టారు. టెక్నాలజీ ఆధారిత అభివృద్ధే లక్ష్యం..

భవిష్యత్తు టెక్నాలజీల కోసం ఆంధ్రప్రదేశ్‌లో బలమైన ఎకోసిస్టమ్ నిర్మించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్ర యువతను ప్రపంచ స్థాయి సాంకేతిక నిపుణులుగా తీర్చిదిద్దేందుకు భారీ స్థాయిలో డీప్‌టెక్ స్కిల్లింగ్ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యంగా పనిచేస్తున్నాయని



వివరించారు.

ఏఐ, క్వాంటమ్ టెక్నాలజీపై ప్రత్యేక శిక్షణ..

రాష్ట్ర యువతకు క్వాంటమ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ వంటి అత్యాధునిక రంగాల్లో శిక్షణ అందించనున్నట్లు సీఎం చెప్పుకొచ్చారు. 2026-27 నాటికి రెండు లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని 10 లక్షల మందికి విస్తరించే ప్రణాళికను రూపొందిస్తున్నామని అన్నారు. డిజిటల్ లెర్నింగ్, ఇండస్ట్రీ ట్రైనింగ్, గ్లోబల్ సర్టిఫికేషన్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వెల్లడించారు.

నాగార్జున యూనివర్సిటీలో ఇన్నోవేషన్ సెంటర్..

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కేంద్రంలో క్వాంటమ్ కంప్యూటింగ్, ఏఐ, సెమీకండక్టర్ టెక్నాలజీలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ విద్యా సంవత్సరం నుంచే కార్యకలాపాలు ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. విద్యార్థులు, పరిశోధకులకు వరల్డ్ క్లాస్ ల్యాబ్స్ అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.

పరీక్షల్లో ఏపీ విద్యార్థుల ప్రతిభ..

జాతీయ పరీక్షల్లో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు 4 గోల్డ్, 14 సిల్వర్ మెడల్స్ సాధించడం రాష్ట్ర ప్రతిభకు నిదర్శనమని సీఎం చంద్రబాబు

2 లో



## శాంతిభద్రతలపైనే సీఎం చంద్రబాబు దృష్టి:

**కృష్ణా జిల్లా, మే 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** గత ఐదేళ్లు వైసీపీ హయాంలో పోలీసులను నడిరోడ్డుపై నిలబెట్టారని హోంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. సోమవారం పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మండలంలో ఏర్పాటు చేసిన నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని హోంమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు

2 లో

# బండి భగీరథ్ కేసుపై సీఎం సీరియస్.



**హైదరాబాద్, మే 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసుపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. భగీరథ్‌పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుపైన తక్షణమే విచారణ మొదలుపెట్టాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను సీఎం ఆదేశించారు. మే 8న ఫిర్యాదు వస్తే ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. కేసు వివరాలను సీఎంకు డీజీపీ

2 లో

# ప్రభుత్వ సచివాలయాల్లో చోరీ.

**చిత్తూరు, మే 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసై చోరీలకు పాల్పడుతున్న ఇంజినీరింగ్ విద్యార్థి మహేశ్ బాబును చిత్తూరు పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రభుత్వ సచివాలయాల్లో చోరీలు చేసిన మహేశ్ నుంచి 30 ప్రింటర్లు, 3 ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ రూ.8,10,400 లక్షలుగా ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. మహేశ్‌పై చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలలో 18 కేసులు నమోదు అయ్యాయి. ఎస్.ఆర్ పురం మండలం కన్యాకాపురం గ్రామానికి చెందిన మహేశ్.. ఆన్‌లైన్ బెట్టింగ్, విలాసవంతమైన జీవనానికి అలవాటుపడినట్లు పోలీసులు తెలిపారు. ఈజీగా డబ్బును సంపాదించడం కోసం దొంగతనాన్ని వృత్తిగా ఎంచుకున్నట్లు చెప్పారు.నిందితుడు ఇంజినీరింగ్ విద్యార్థి అయినప్పటికీ ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసైనట్లు పోలీసులు చెప్పారు. సులభంగా డబ్బు సంపాదించేందుకు ప్రభుత్వ కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుని ప్రింటర్లు, ల్యాప్‌టాప్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను దొంగిలిస్తూ చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. మహేశ్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.


గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

## క్వాంటమ్ వ్యాలీ విజన్‌తో ముందుకు ఏపీ..

ప్రశంసించారు. ఆధునిక టెక్నాలజీ కోర్సుల్లో మరింత మంది విద్యార్థులు పాల్గొని ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.
క్వాంటమ్ వ్యాలీ విజన్‌తో ముందుకు ఏపీ..
క్వాంటమ్ వ్యాలీ విజన్ ద్వారా భవిష్యత్ టెక్నాలజీలకు సిద్ధమయ్యే రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రపంచ స్థాయి పరిశోధన, సాంకేతిక నైపుణ్యాలు, స్టార్టప్ అవకాశాలు, ఇండస్ట్రీ కనెక్టివిటీతో ఏపీని టెక్నాలజీ హబ్‌గా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర యువతలో నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా ప్రపంచ మార్కెట్ అవసరాలకు తగిన మానవ వనరులను తయారు చేయాలని తమ ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ఏపీని కరవు రహితంగా మార్చడంలో పోలవరం కీలకం:

తుంగభద్ర ప్రాజెక్టు గేట్లు ప్రమాదకర స్థితిలో ఉన్నాయని, వైసీపీ పాలనలో వాటిని పట్టించుకోలేదని మంత్రి ఆరోపించారు. గత ఏడాది 19వ గేటు కొట్టుకుపోయిందని.. కొత్త గేట్ల ప్రారంభోత్సవంపై కేంద్ర మంత్రితో చర్చించామని వెల్లడించారు. గోదావరి కావేరి అనుసంధానం చేసుకుంటే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని మంత్రి తెలిపారు. గోదావరి కావేరి ఏ విధంగా ఇంటర్ లింకింగ్ చేయాలన్న దానిపైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. గోదావరిలో ప్రతి సంవత్సరం సుమారు 3000 టీఎంసీల వరద నీరు వృథాగా సముద్రంలో కలుస్తోందన్నారు. ఈ మిగులు జలాలను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా తెలుగు రాష్ట్రాలకు లాభం చేకూరుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి నుంచి చెబుతున్నారని తెలిపారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు కార్యాచరణ చేపట్టామని రామానాయుడు తెలిపారు. ఇప్పటికే ముఖ్యమంత్రి కలెక్టర్లతో గ్రౌండ్ వాటర్ సమస్యలపై సమీక్ష నిర్వహించారన్నారు. దేశంలో ప్రయోగాత్మకంగా ఎంసీఏడీ మోడల్ సిస్టమ్‌ను విజయనగరంలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆల్మట్టి ఎత్తు పెంపు నిర్మాణంపై సుప్రీం కోర్టులో స్టే ఆర్డర్ ఉన్న విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి అభ్యంతరాలపై చర్చించామని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.

## శాంతిభద్రతలపైనే సీఎం చంద్రబాబు దృష్టి:

శాంతిభద్రతలపై దృష్టి సారించారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 6000 మంది పోలీసులను భర్తీ చేశారన్నారు.రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న నేరాలు తగ్గించడంలో కృష్ణా జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని చెబుతూ.. ఎస్పీ, ఐజీని హోం మంత్రి అభినందించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో అహర్నిశలు శ్రమిస్తున్న పోలీస్ సిబ్బందిని అనిత అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, స్థానిక శాసనసభ్యులు బోడె ప్రసాద్ పాల్గొన్నారు.

## బండి భగీరథ్ కేసుపై సీఎం సీరియస్.

వివరించారు. ప్రధాన మంత్రి మోదీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో పోలీస్ సిబ్బంది అంతా భద్రతా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారని తెలియజేశారు. కేసు సమగ్ర విచారణ కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయాలని డీజీపీ ఆనంద్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.బండి భగీరథ్‌పై ఈనెల 8న పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఓ ఫిర్యాదు వచ్చింది. తనను భగీరథ్ వేధిస్తున్నారని, పోక్సో కింద కేసు నమోదు చేయాలని ఓ మైనర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇప్పటి వరకు భగీరథ్‌పై పోలీసు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పాటు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయనట్లు తెలుస్తోంది. ఈ అంశం తెలంగాణ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కేంద్ర మంత్రి కుమారుడిని ప్రభుత్వమే కాపాడుతోందంటూ ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్న పరిస్థితి నెలకొంది.

## దాసుకు నివాళులర్పించిన సాయి సుధాకర్






**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలంలోని తమ్మవరం గ్రామానికి చెందిన నందిగం దాసు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కొమ్మలపాటి శ్రీధర్ తనయుడు సాయి సుధాకర్ సోమవారం అన్నారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం నాడు మృతి చెందిన దాసు కుటుంబాన్ని సందర్శించి వారి నివాసానికి వెళ్లి వారి భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. మట్టి ఖర్చుల నిమిత్తం 10000 రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు తదితరులు ఉన్నారు

# నమ్మకానికి నిలువుటద్దం ఎమ్మెల్యే పిఏ సురేష్ వర్మ - ఆత్మీయతకు ప్రతిరూపం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు

**ది 11 మే 2026. (బాపట్ల బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** నమ్మకమే పునాదిగా, అంకితభావమే శ్వాసగా తన వద్ద పనిచేసే వారిని సొంత కుటుంబ సభ్యుల్లా గుండెల్లో పెట్టుకునే గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనం బాపట్ల ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు. గత ఎన్నో ఏళ్లుగా ఎమ్మెల్యే అడుగుజాడల్లో నడుస్తూ, కష్టసుఖాల్లో తోడుంటూ నమ్మకమైన కార్యదక్షుడిగా పేరు తెచ్చుకున్నారు ఆయన వ్యక్తిగత కార్యదర్శి (గ్రూ) అల్లూరి బాల వెంకట నాగ సత్య సురేష్ వర్మ. పాలకొల్లు నియోజకవర్గం ఆగర్రు గ్రామానికి చెందిన శ్రీ అల్లూరి సూర్య నారాయణ రాజు - శ్రీమతి సూర్య సత్య ప్రభావతి ల జ్యేష్ఠ కుమారుడైన సురేష్ వర్మ వివాహ మహోత్సవం రాజమండ్రి రూరల్ కోవూరులోని లిటరరీ క్లబ్ కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలో ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు హాజరయ్యి దీవించి ప్రేమను కనపరచి తన పెద్ద మనసును చాటుకున్నారు. నిత్యం ప్రజా సేవలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, తన పిఏ సురేష్ వర్మ - ప్రవళిక గార్ల వివాహానికి బాపట్ల నుండి రాజమండ్రి వరకు కుటుంబ సమేతంగా విచ్చేసి నూతన వధూవరులను అక్షింతలు వేసి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆశీర్వదించారు. యజమానిలా కాకుండా ఒక కుటుంబ పెద్దలా నిలిచి ఆయన చూపిన ఈ ఆత్మీయత అక్కడి వారందరినీ ఆకట్టుకుంది. సురేష్ వర్మ వివాహానికి ఎమ్మెల్యే అంత దూరం ప్రయాణించి రావడం తమ అందరికీ గర్వకారణమని, సిబ్బంది పట్ల ఆయనకున్న ప్రేమాభిమానాలకు ఇది నిదర్శనమని సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. "యజమాని నమ్మకస్తుడైతే.. నాయకుడు ప్రాణప్రదంగా చూసుకుంటాడు" అనడానికి ఈ దృశ్యమే ఒక నిదర్శనం. సురేష్ వర్మ విధేయత, కష్టపడే తత్వమే ఎమ్మెల్యే వర్మకు ఆయనపై కొండంత ప్రేమాభిమానాలను



కలిగించాయి. నూతన వధూవరులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే వారిని మనసారా దీవించారు. ఆంధ్ర రాష్ట్ర మాజీసైనికుల లీగ్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస వర ప్రసాద్ మరియు, ఉపాధ్యక్షులు మంత్రు నాయక్, ముఖ్య కార్యదర్శి మదన్ మోహన్, సంయుక్త కార్యదర్శి ఇషయ్య, కోశాధికారి ఆర్ ఆర్ వి రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు హుస్సేన్, నరసింహ రావు, నాగరాజు, వెంకటరావు మరియు మాజీసైనికులు వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియచేశారు.

# ప్రజా సమస్యల పరిస్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) నందు అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్



**ది 11 మే 2026 . (బాపట్ల బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** సోమవారం కలెక్టరేట్ లోని పిజిఅర్ ఎస్ హల్ నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల సమస్యలను విని వారి నుంచి అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, డి ఆర్ ఓ.జి గంగాధర్ గౌడ్, డి యం ఒ హెచ్ ఓ.డాక్టర్ ఎస్.విజయమ్మ. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ ఈ ఆనంతరాజు, సి పి ఓ.ఏ.ఎస్.రాజు, పి డి లు, డ్వామా, డిఆర్డీఏ, మెప్మా, గృహ నిర్మాణ సంస్థ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విజయలక్ష్మి, సింగయ్య, పాల్, వెంకటేశ్వర రావు, రాధమాదవి, డి పి ఓ.యల్.ప్రభాకర్ రావు, ఆనంద పాల్ మార్క్ పేడ్ డి యం.కరుణశ్రీ, డి సి హెచ్ ఎస్.పద్మావతి, డి టి సి. పరందామ రెడ్డి, జి యం.డి ఐ సి.రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారిణి ఏ.లక్ష్మి, డి ఎస్ ఓ.ఆర్.జమీర్ బాషా, సివిల్ సాప్స్ డి యం.శ్రీలక్ష్మి, సి పి ఓ.ఏ.ఎస్.రాజు, మత్స్య శాఖ డి డి.శ్రీనివాస్ నాయక్, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్ , బి.సి. ఎస్ సి. సంక్షేమ శాఖల అధికారులు జయరాములు, రాజాదేబోరా, డి ఎఫ్ ఓ.రవిశంకర్, ప్రకాశం జిల్లా జడ్పీ డిప్యూటీ సి ఈ ఓ బాలమ్మ, డి ఈ ఓ.శ్రీనివాస్, డి యల్ డి ఓ.విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మయ్య పనితీరు భేష్ బలమైన మండల పార్టీ అధ్యక్షులుగా బ్రహ్మయ్య





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా పదవి చేపట్టిన నుండి ఏటుకూరి బ్రహ్మయ్య కార్యకర్తలకు అండగా నిలబడుతున్నారు. ఇచ్చిన పదవిని సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజల్లో పెదకూరపాడు మండలానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా బలమైన నాయకుడిగా పేరు పొందుతున్నారు. బ్రహ్మయ్య కుమారుడు అరవింద్ బాబు అయితే పేద కుటుంబాల కార్యకర్తలను గుండెల్లో దాచుకుంటున్నాడు. గతంలో పెదకూరపాడు గ్రామంలో ఎస్టి కులానికి చెందిన నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు ముంగి చిన్న అనే అతను చనిపోతే వెంటనే విలేఖర్లు అరవింద్ బాబు దృష్టికి తీసుకెళ్తే మట్టి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు అంతేకాకుండా ఇటీవల పెదకూరపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీ కి చెందిన గణేష్ మృతిచెందితే మరో 10,000 ఆర్థిక సహాయం చేసి ఆ కుటుంబంలో ధైర్యం నింపారు . పెదకూరపాడు మండలం తమ్మారం గ్రామంలో ఎస్సీ కులం చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు నందిగాం దాస్ మృతిచెందితే ఆ కుటుంబానికి బ్రహ్మయ్య 5000 రూపాయల ఆర్థిక సహాయం సోమవారం ఉదయాన్నే వారి ఇంటికి వెళ్లి అందించారు. ఇవే కాక మండలంలో పేద కార్యకర్తలకు బ్రహ్మయ్య అండగా నిలుస్తున్నారు . బ్రహ్మయ్య వెంట పెదకూరపాడు ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అన్నా ప్రసాద్, ఎస్సీ నాయకులు కంచర్ల సుధాకర్, మైనారిటీ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ అజీముల్లా, తమ్మవరం నాయకులు కరిముల్లా తదితరులు ఉన్నారు .

## నాగిరెడ్డి పాలెం లో ప్రజల వద్దకు ప్రవీణ్

**: క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** బెల్లంకొండ మండలం, నాగిరెడ్డి పాలెం గ్రామంలో జరుగుతున్న "ప్రజల వద్దకు ప్రవీణ్ 82 రోజు" కార్యక్రమంలో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మరియు గుంటూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి మరియు నాగిరెడ్డిపాలెం గ్రామ ముఖ్యనాయకులు,మండల టీడీపీ నాయకులు అకాల రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అత్యధికముగా మహిళలు పాల్గొనటం జరిగింది.



## జిల్లాలో ప్రశాంత వాతావరణంలో అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలి : జిల్లా కలెక్టర్



ది 11 మే 2026. (బాపట్ల బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్) ఈ నెల 25 నుంచి జూన్ 04 వరకు జిల్లాలో నిర్వహించే 10 వ తరగతి మరియు ఓపెన్ స్కూల్ 10 వ తరగతి, ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు సమన్వయ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించి పరీక్షా వివరాలను వివరించారు.

– ఈనెల 25 నుంచి జూన్ 04 వరకు 10 వ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే మొత్తం విద్యార్థులు 2458, పరీక్ష కేంద్రాలు 18. పరీక్షా సమయం ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు.

– ఈనెల 25 నుంచి జూన్ 01 వరకు ఓపెన్ స్కూల్ 10 వ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు మొత్తం 962, పరీక్ష కేంద్రాలు 08. పరీక్షా సమయం ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు.

– ఈ నెల 25 నుంచి జూన్ 01 వరకు ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు మొత్తం 1820, పరీక్ష కేంద్రాలు 07. పరీక్షా సమయం ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు.

– 30 నిమిషాలు ముందుగానే పరీక్ష కేంద్రానికి విద్యార్థులు చేరుకోవాలి.

– పరీక్షలు జరిగే రోజులలో జీరాక్స్ సెంటర్స్ మూసివేయాలి.

– పరీక్షలు జరిగే రోజులలో 144 సెక్షన్ ఉంటుంది.

పరీక్షా సమయం లో విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా, తగు వసతులు సక్రమంగా ఏర్పాటుచేయాలని కలెక్టర్ సూచించారు. పటిష్టమైన భద్రతను ఏర్పాటుచేయాలని పోలీస్ వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ శ్రీనివాస్.డి యం అ హెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ, రెవెన్యూ విభాగం, పోలీసు విభాగం, విద్యుత్ విభాగం, ఆర్టీసీ విభాగం, ఖజానా, (ట్రెజరీ) పోస్టల్, పంచాయతీ, మున్సిపల్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కంచర్ల దాస్ ను పరామర్శించిన బ్రహ్మయ్య




పెదకూరపాడు గ్రామంలో ఇటీవల యాక్సిడెంట్ గురై కాలు విరిగి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల దాసు (డప్పు దాసు) పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరు బ్రహ్మయ్య సోమవారం ఉదయం పరామర్శించారు ఆయన వెంట నాయకులు అన్నా ప్రసాద్, కంచర్ల సుధాకర్, అజిముల్లా, తదితరులు ఉన్నారు.

## విభిన్న ప్రతిభావంతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచిస్తూ ఉపకరణాలను పంపిణి చేసిన జిల్లా కలెక్టర్

ది 11 మే 2026, బాపట్ల. (క్రైమ్ కౌంటర్ బ్యూరో రెడ్డి వర ప్రసాద్) విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అందించే సహాయ ఉప కారణాలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు ఉప కరణాల ను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు అందించే సహాయ ఉప కారణాలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వము విభిన్న ప్రతిభావంతుల కు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని వాటిని ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందలన్నారు. దివ్యాంగ శక్తి పథకం ద్వారా ఉచితంగా బస్సులో ప్రయాణించే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. దివ్యాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు అవసరమైన సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. ఈ సందర్భంగా రూ.1,39,700/– విలువ గల ఉపకరణాలు దివ్యాంగులకు పంపిణీ చేశారు. అందులో 14 మూడు చక్రాల సైకిళ్లు, 3 వీల్ చైర్లు, 2 వినికిడి యంత్రాలు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఉపకరణాల అవసరమైన దివ్యాంగులు www.apdascac.ap.gov.in శాఖ వెబ్సైట్ లో దరఖాస్తులు



చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.


## సౌమిత్ కుటుంబంతో ఆప్యాయంగా ఎమ్మెల్యే :





క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువనాయకులు మేదరమెట్ల సౌమిత్ చౌదరి కుటుంబంతో ఆప్యాయంగా గడిపిన పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమానికి హాజరైన సందర్భంలో ఆయన సౌమిత్ ఇంటికి వెళ్లారు ఆ కుటుంబంతో అందరినీ పలకరిస్తూ ప్రేమగా మెలిగారు.

## శ్రీ భావన్నారాయణ స్వామి రాజవీధి కి నూతన శోభ తెచ్చిన పచ్చని హారం



ది 11 మే 2026 (బాపట్ల బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్) బాపట్ల పట్టణ చరిత్ర నందు రథం బజారు లో ఆధ్యాత్మికతకు చిరునామా, భక్తుల కొంగుబంగారం శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత శ్రీ క్షీర భావన్నారాయణ స్వామి వారి ఆలయం. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ పుణ్యక్షేత్రం ఇప్పుడు నూతన శోభను సంతరించుకుంది. ఆలయ ముంగిట విరాజిల్లే చారిత్రాత్మక రథం బజారును ఒక సుందర నందనవనంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, సిబ్బంది మొక్కవోని దీక్షతో చేపట్టిన పనులు సత్ఫలితాలనిస్తున్నాయి. పట్టణ సుందరీకరణలో భాగంగా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుని, రథం బజారు మార్గాన్ని ప్రకృతి ఒడిలా మార్చివేసింది. రాజవీధికి ఇరువైపులా ఉన్న ఫుట్ పాత్‌లపై భారీ పరిమాణంలో ఆకర్షణీయమైన కుండీలను ఏర్పాటు చేసి, వాటిలో వైవిధ్యభరితమైన మొక్కలను నాటారు. రోడ్డుకు ఇరువైపులా ఈ పచ్చని వరుసలు భక్తుల మనసుకు ఆహ్లాదం కలిగిస్తున్నాయి. కాంక్రీట్ కట్టడాల మధ్య పచ్చని మొక్కల రాకతో ఆ ప్రాంతమంతా ప్రాణవాయువుతో పలకరిస్తున్నట్లుగా అనిపిస్తోంది. ఆలయానికి వచ్చే భక్తులకు కేవలం దైవ దర్శనమే కాకుండా, మనసుకు ప్రశాంతతను ఇచ్చే ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పచ్చని చెట్ల నీడన ఈ సుందరీకరణ పర్యాటకులను సైతం కట్టిపడేస్తోంది. ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసే ఈ పుణ్యస్థలంలో ప్రకృతి అందాలు తోడవ్వడంతో, భావన్నారాయణ స్వామి పరిసర ప్రాంతం అంతా ఒక దివ్యవనంలా భాసిల్లుతోంది. పర్యావరణ పరిరక్షణతో పాటు క్షేత్ర వైభవాన్ని పెంచిన అధికారుల కృషిని పట్టణ, భక్తులు ముక్తకంఠంతో కొనియాడుతున్నారు.

## మరింత సులభంగా ప్రజలకు ప్రభుత్వ సేవలను అందించేందుకు వాట్సాప్ గవర్నెన్స్ సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి : జిల్లా కలెక్టర్




ది 11 మే 2026, బాపట్ల (బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్) ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభంగా అందించేందుకు వాట్సాప్ గవర్నెన్స్ సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి అధికారులను ఆదేశించారు. సోమవారం న్యూ వీసీ హాల్‌లో నిర్వహించిన విద్యాశాఖ మరియు గ్రామ,వార్డు సచివాలయ సేవలకు సంబంధించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ, ప్రతి సచివాలయంలో వాట్సాప్ గవర్నెన్స్ సేవలకు సంబంధించిన క్యూ ఆర్ స్కానర్ ఏర్పాటు చేయాలని సూచించారు. సచివాలయాలకు వచ్చే ప్రజలకు వాట్సాప్ సేవలపై అవగాహన కల్పించి, సేవలను వినియోగించుకునేలా సిబ్బంది చొరవ చూపాలని తలిపారు. అదేవిధంగా జీఎస్‌డబ్ల్యూఎస్ సేవలకు సంబంధించిన జిల్లా ర్యాంకింగ్, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, ఎఫ్ఆర్ఎస్ హాజరు, పౌరుల ఈ–కేవైసీ, డాక్యుమెంట్ అప్‌లోడ్ అంశాలపై సమీక్ష నిర్వహించారు. బాపట్ల అర్బన్ పరిధిలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పురోగతి తక్కువగా ఉ ఒడటంపై జిల్లా కలెక్టర్ యూజీవోతో ప్రత్యేకంగా మాట్లాడి వేగవంతం చేయాలని ఆదేశించారు. పాఠశాల విద్యకు సంబంధించిన లీప్ యాప్ నివేదికలు, ఉ పాధ్యాయులు మరియు విద్యార్థుల హాజరు, పాఠశాలల తనిఖీలు, ఎంబీయూ, అపార్ ఐడీలు, మధ్యాహ్న భోజన పథకం, తల్లికి వందనం తదితర అంశాలను కూడా సమావేశంలో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ సింగ్, జిల్లా జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి విజయలక్ష్మి పాల్గొన్నారు. హైబ్రిడ్ మోడ్‌లో ఎంపీడీవోలు, ఎంఈవోలు సమావేశానికి హాజరయ్యారు.

## నూతన వధూవరుల జంటలను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు

ది 11 మే 2026, బాపట్ల (బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్) వేమూరు నియోజకవర్గం లోని కొల్లూరు మండలం పెదలంక మరియు భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామాలలో జరిగిన పలు వివాహ వేడుకలలో వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కొల్లూరు మండలం పెదలంక గ్రామానికి చెందిన తోట బాపనయ్య గారి కుమారుని వివాహ వేడుక (రిసెప్షన్) వారి స్వగృహంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు గారు నూతన వధూవరులకు ఆశీస్సులు అందజేసి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన కంచర్ల ఇస్సాకు గారి కుమారుని వివాహ వేడుక వారి స్వగృహంలో జరిగింది. ఈ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు గారు నూతన దంపతులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన చీకటి శ్రీనివాస్ రావు గారి కుమార్తె వివాహ (ప్రధానము) వేడుక వారి స్వగృహంలో జరిగింది. ఈ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే



నక్కా ఆనంద బాబు గారు నూతన వధువును ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## వీఆర్ఏ కరీముల్ల అక్రమాలపై విచారణ జరపాలి: దళిత బహుజన పార్టీ డిమాండ్



చీరాల, మే 11( క్రైమ్ కౌంటర్):బాపట్ల జిల్లా చీరాల మండలానికి చెందిన వీఆర్ఏ కరీముల్ల విలువైన రెవిన్యూ రికార్డులను కొంతమందికి యథేచ్ఛగా అందజేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని ఆరోపించారు. సాధారణ ప్రజలకు సులభంగా అందని రెవిన్యూ రికార్డులను కొందరి ప్రయోజనాల కోసం మాయం చేస్తూ సహకరిస్తున్నారని ఆయన విమర్శించారు.ప్రభుత్వ భూములు, రెవిన్యూ సంబంధిత కీలక పత్రాల విషయంలో పారదర్శకత లేకుండా వ్యవహరిస్తున్నారని, దీనివల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇటువంటి వ్యవహారాలపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని, రెవిన్యూ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కల్పించాలని షేక్ జిలాని కోరారు.

# వైకుంటపురంలో ఘనంగా జిల్లా కాపునాడు సమావేశం



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్** : అమరావతి మండలం వైకుంఠపురం గ్రామంలో పల్నాడు జిల్లా కాపునాడు సమావేశం సోమవారం ఘనంగా నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా కాపునాడు జాతీయ అధ్యక్షులు గాళ్ళ సుబ్రహ్మణ్యం , విశిష్ట అతిథిగా జోనల్ అధ్యక్షులు బొందలపాటి వెంకట్రావు, పల్నాడు జిల్లా కాపునాడు అధ్యక్షులు పోలిశెట్టి వెంకట సత్యనారాయణ , రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీలక్ష్మిశెట్టి పార్థసారధి , రాష్ట్ర కార్యదర్శి భవిరిశెట్టి వెంకటేశ్వరరావు , పెదకూరపాడు నియోజకవర్గ అధ్యక్షులు మానూరి రమేష్, పెదకూరపాడు నియోజకవర్గ కార్యదర్శి పసుపులేటి ఆంజనేయులు , పెదకూరపాడు నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ అప్పికట్ల శ్రీనివాసరావు , కాపునాడు నాయకులు ఏపూరి లక్ష్మీనారాయణ , జిల్లా ఉపాధ్యక్షులు గరటా బాలకృష్ణ , జిల్లా కోశాధికారి నీలం రామారావు , అమరావతి మండల అధ్యక్షులు వెంగిశెట్టి వెంకటేశ్వరరావు , అమరావతి గ్రామ అధ్యక్షులు రంగిశెట్టి నాగేశ్వరరావు , రంగిశెట్టి శ్రీనివాసరావు , శ్రీ సిద్దే శ్రీనివాసరావు వీరబాబు , నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గ కాపునాడు నాయకులు మరియు సభ్యులు మరియు గ్రామ కాపు సభ్యులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్య: పెద్దవడుగూరు, మండలంలో విషాదం.??



**పెద్దవడుగూరు, మే 11 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** అప్పుల ఊబిలో కూరుకుపోయి, సాగు చేసిన పంటలు ఆశించిన రీతిలో పండక మనస్తాపంతో ఓ యువ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెద్దవడుగూరు, మండలంలో తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసుల కథనం మేరకు.. క్రిష్టిపాడు గ్రామానికి చెందిన నల్లబోతుల నాగేంద్ర (29)కు తన తల్లిదండ్రులు పెద్ద నారాయణ, రంగమ్మ దంపతులు ఐదు ఎకరాల భూమిని ఇచ్చారు. నాగేంద్రకు ఐదుగురు సోదరీమణులు ఉండగా, అందరికీ వివాహాలు అయ్యాయి. నాగేంద్రకు భార్య వెంకటలక్ష్మి, ఒక కొడుకు మరియు ఒక కూతురు ఉన్నారు. సొంత భూమితో పాటు కదిరిగుట్టపల్లికి చెందిన రంగస్వామి అనే వ్యక్తికి చెందిన మరో ఆరు ఎకరాల భూమిని కూడా నాగేంద్ర కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. అయితే పంట పెట్టుబడుల కోసం సుమారు రూ. 14 లక్షల వరకు తెలిసిన వారి వద్ద అప్పులు చేశాడు. సాగు చేసిన పంటలు సరిగా పండకపోవడంతో, అప్పులు ఎలా తీర్చాలో తెలియక మరియు కుటుంబ భారంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో ఈ నెల 10వ తేదీ మధ్యాహ్నం అప్పుల బాధ తాళలేక పురుగుల మందు సేవించాడు. గమనించిన కుటుంబ సభ్యులు కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. నాగేంద్ర మృతితో భార్యాపిల్లలు అనాథలయ్యారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మృతుడి తల్లి రంగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద్దవడుగూరు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అక్రమ లే-అవుట్లు, నిర్మాణాలపై కఠిన చర్యలు చేపట్టండి - పల్నాడు జాయింట్ కలెక్టర్ సంజనా సింహా.

**క్రైమ్ కౌంటర్ :నరసరావుపేటప్రతినిధి.** జి.ఎం.కె. గాంధీ.)పల్నాడు జిల్లాలో అనుమతులు లేని అనధికార భవన నిర్మాణాలు మరియు అక్రమ లే-అవుట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంజనా సింహా అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని ఆర్డీవోలు, డిపిఓ,డిఎల్ డివోలు, ఎంపీడీవోలు మరియు పంచాయతీ కార్యదర్శులతో అక్రమ లే అవుట్లపై వెబెక్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏపీ మెట్రోపాలిటన్ రీజియన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం-2016 ప్రకారం అనధికార లే-అవుట్లను గుర్తించి, వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో పంచాయతీ కార్యదర్శులది కీలక పాత్ర అన్నారు. ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్ నంబర్ 5 ద్వారా స్థానిక సంస్థలకు ఈ చట్టంలోని పలు సెక్షన్ల కింద ప్రత్యేక అధికారాలను కల్పించిందని, దీనిని ఉపయోగించుకొని నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న పనులను నిలుపుదల చేయడం,సీలింగ్ మరియు కూల్చివేత ఉత్తర్వులు జారీ చేయడంలో వెనకాడకూడదని స్పష్టం చేశారు.ఆమోదించబడిన ప్లాన్లకు భిన్నంగా నిర్మాణాలు చేపడుతున్న వారిని నియంత్రించేందుకు క్షేత్రస్థాయిలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలన్నారు. కేవలం చర్యలు తీసుకోవడమే కాకుండా పౌరులు ఏదైనా స్థలం లేదా భవనం కొనుగోలు చేసే ముందే సంబంధిత అనుమతులను తీసుకొని సరిచూసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.శాఖల మధ్య సమన్వయం మరియు పటిష్టమైన పర్యవేక్షణ ద్వారానే అనధికార నిర్మాణాలకు అడ్డుకట్ట వేయగలమని తద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచి ప్రజలకు మెరుగైన అభివృద్ధి కార్యక్రమాలు అందించవచ్చని ఆమె పేర్కొన్నారు.?ఈ సమీక్షా సమావేశంలో నరసరావుపేట ఆర్డీవో పి.బాలకృష్ణ,సత్తెనపల్లి ఆర్డీవో శ్రీరాములు, గురజాల ఆర్డీవో మురళీకృష్ణ, డి.ఎల్.డి.వోలు వెంకట్ రెడ్డి,గబ్రూ నాయక్ మరియు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిలో చేరుదాం.. ప్రభుత్వ బడిని అభివృద్ధి చేద్దాం

**ది 11 మే 2026, బాపట్ల (బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల వసతులు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని ముత్తాయిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిలుపునిచ్చారు. 'బడి పిలుస్తుంది' ఎన్రోల్మెంట్ డ్రైవ్‌లో భాగంగా ఉపాధ్యాయులు స్వయంగా ఇంటింటికీ వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి అవగాహన కల్పించారు. పాఠశాలలో ఉన్న మెరుగైన సౌకర్యాలు, విద్యా ప్రమాణాల గురించి వివరించడంతో తల్లిదండ్రులు సానుకూలంగా స్పందించి తమ పిల్లలను పాఠశాలలో చేర్పించడం సంతోషకరమని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ప్రభుత్వ బడి లో పిల్లల భవిష్యత్తు దృష్ట్యా ప్రభత్వం ప్రవేశపెట్టిన పథకాలు చాల మందికి తెలియటం లేదని వాటిని సద్వినియోగం చేసుకొని అనేక మంది లబ్ది పొందారని ఈ విషయం ప్రతీ తల్లి తండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు ప్రాముఖ్యత నివ్వాలని పిలుపునిచ్చారు. పిల్లల బడిబాట కార్యక్రమం ద్వారా ఈ ఏడాది ఇప్పటివరకు తొమ్మిది మంది విద్యార్థులు కొత్తగా ప్రవేశం పొందారు. గ్రామ పెద్దలు, పాఠశాల



యాజమాన్య కమిటీ సహకారంతో ఈ నమోదు ప్రక్రియ విజయవంతంగా సాగుతోందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్‌పర్సన్ కర్రి అరుణ, సహోపాధ్యాయులు సిహెచ్. రమాదేవి, బి. విజయలక్ష్మి, డి. వందనకుమారి మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కొండుపల్లిలో అక్రమ మైనింగ్ మాఫియా: నిబంధనలు గాలికొదిలేసి కోట్లలో దోపిడీ!



**పెద్దవడుగూరు మే 11 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం కొండుపల్లి గ్రామ పరిధిలో సాగుతున్న అక్రమ మైనింగ్‌పై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నిప్పులు చెరిగింది. సోమవారం తాడపత్రి నియోజకవర్గ రైతు సంఘం సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి. చిన్నప్ప యాదవ్, ఉపాధ్యక్షులు వెంకట్రాముడు యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు ఆదినారాయణ మాట్లాడుతూ.. కొండుపల్లి పొలాల్లోని సర్వే నంబర్లు 697, 698, 699 తదితర ప్రాంతాల్లో వందల ఎకరాల్లో డోలమైట్, స్టీటైట్ ఖనిజాలను అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు.

అధికారుల కళ్ల ముందే రూ. 6 కోట్ల దోపిడీ!

సర్వే నంబర్లు 698-ఎ, 698-సి, 698-బి2, 697, 699, 688-ఎ2బి1 లలో దాదాపు 8,000 టన్నుల ఖనిజాన్ని తరలించి, సుమారు 5 నుంచి 6 కోట్ల రూపాయల అక్రమ లాభం గడించారని నేతలు పేర్కొన్నారు. ఈ అక్రమాలపై గతంలో సిపిఐ ఆధ్వర్యంలో మైనింగ్, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, పత్రికల్లో వార్తలు వచ్చినా యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. చివరికి ఎమ్మార్వో స్వయంగా తనిఖీ చేసి సీజ్ చేసిన ఖనిజాన్ని సైతం అక్రమార్కులు యథేచ్ఛగా తరలించుకుపోయారంటే అధికారుల పనితీరు ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చని విమర్శించారు.

భద్రత శూన్యం.. కార్మికుల ప్రాణాలకు గ్యారంటీ లేదు

గనుల్లో నిబంధనలకు విరుద్ధంగా భారీ బ్లాస్టింగ్ పనులు చేపట్టడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎంతోమంది కార్మికులు అంగవైకల్యానికి గురవ్వడమే కాకుండా ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు ఎలాంటి న్యాయం జరగడం లేదని ధ్వజమెత్తారు. గ్రామంలో మొత్తం గనుల్లో కేవలం 10 గనులకు మాత్రమే అనుమతులు ఉన్నాయని, మిగిలినవన్నీ నిబంధనలు ఉల్లంఘించి నడుస్తున్నాయని తెలిపారు.

ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి

రాయల్టీ చెల్లించకుండా, ఏఎంపీ, ఈసీ, బ్లాస్టింగ్ అగ్రిమెంట్ మరియు మైన్స్ మేనేజర్ వంటి కనీస అనుమతులు లేకుండా కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపించారు. అధికారులు కేవలం నామమాత్రపు తనిఖీలు చేసి జరిమానాలతో కాలయాపన చేస్తున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడుతున్నారని విమర్శించారు. తక్షణమే అక్రమ గనులను సీజ్ చేసి, అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది.

# వేటపాలెం మార్కెట్ సెంటర్‌లో ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహ ఏర్పాటుకు వినతి

**వేటపాలెం, మే 11 (క్రైమ్ కౌంటర్) :**వేటపాలెం మార్కెట్ సెంటర్‌లో భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు సోమవారం వేటపాలెం మండల తహసీల్దార్ జి. గీతారాణికి వినతిపత్రం అందజేశారు.దేశ యువతకు ఆదర్శప్రాయుడైన డాక్టర్ కలాం సేవలను స్మరించుకునేందుకు మార్కెట్ సెంటర్‌లో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సముచితమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. కలాం ఆశయాలు, దేశాభివృద్ధికి చేసిన కృషి యువతకు స్ఫూర్తినిస్తాయని తెలిపారు.వేటపాలెం వంటి విద్యా, సాంస్కృతిక ప్రాధాన్యత కలిగిన ప్రాంతంలో కలాం విగ్రహం ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, దేశభక్తి భావాలు పెంపొందుతాయని అభిప్రాయపడ్డారు. విగ్రహ ఏర్పాటుకు అవసరమైన అనుమతులు మంజూరు చేసి అధికారిక సహకారం అందించాలని తహసీల్దార్‌ను కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన తహసీల్దార్ జి. గీతారాణి సంబంధిత అంశాన్ని పరిశీలించి నిబంధనల ప్రకారం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మొగల్ సాలేహా బేగ్, షేక్ అక్రమ్, షేక్ జిలానీ, షేక్



షమీమ్, షేక్ సుభానా, షేక్ ముబిన్ తదితరులు పాల్గొన్నారు.

# 75 తాళ్లూరు పీఎం శ్రీ హై స్కూల్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రదానం




**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం 75త్యాళ్ళూరు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు షేక్.సాధికా,జంగాల వీర తేజస్విని లు గ్రామీణ ప్రాంత పదవ తరగతి ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచనందుకు విద్యార్థి వికాస వాహిని (వి.వి.వి) సంస్థ కంకిపాడు వారు ఇచ్చే ప్రతిభా పురస్కారాలను విజయవాడలోని రామమోహన గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ సంస్థ కార్యదర్శి డి.దేవానంద రెడ్డి,శతాధిక గ్రంథ రచయిత జీవి.పూర్ణచందు,ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జనరల్ సెక్రటరీ ఆర్వీ సుబ్బారావు, సావంత్ గ్రూప్ ఆఫ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ యార్లగడ్డ వి.ప్రసాద్,విద్యార్థి వికాస వాహిని సంస్థ ఫౌండర్ వేములపల్లి కేశవరావు,మర్రి శ్రావణి తదితరులు పాల్గొని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేసారు. ఈ పురస్కారాలను అందుకున్న విద్యార్థినులను ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు, పీసి చైర్మన్ జీవి.హనుమంత రావు,గ్రామ పెద్దలు అభినందించారు.

# తన తొలి సినిమా హీరో విజయ్ పై ప్రియాంక చోప్రా షాకింగ్ కామెంట్స్!

గ్లోబల్ స్టార్‌గా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ప్రియాంక చోప్రా సినీ ప్రస్థానం దక్షిణాది నుండే మొదలైందన్న విషయం చాలామందికి ఆసక్తిని కలిగిస్తుంది. ఆమె వెండితెరకు పరిచయమైంది కోలీవుడ్ స్టార్ విజయ్ నటించిన 'తమిజన్' (2002) చిత్రంతోనే. ప్రస్తుతం విజయ్తమిళనాడు రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తూ, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఈ తరుణంలో, ప్రియాంక తన తొలి సినిమా హీరో గురించి గతంలో పంచుకున్న జ్ఞాపకాలు సామాజిక మాధ్యమాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారాయి సినీ రంగంలోకి అడుగుపెట్టిన కొత్తలో ప్రియాంకకు భాషాపరంగా ఎదురైన సవాళ్లు అన్నీ ఇన్నీ కావు. ఆ సమయంలో ఆమెకు తమిళం అస్సలు రాకపోవడంతో, డైలాగులను కాగితంపై రాసుకుని మరీ బట్టీ పట్టేవారట. షూటింగ్ ప్రక్రియపై కూడా ఆమెకు అప్పట్లో కనీస అవగాహన ఉండేది కాదు. కేవలం థియేటర్‌లో సినిమాలు చూడటం తప్ప, కెమెరా ముందు నటించడం, సెట్స్‌లో వాతావరణం ఎలా ఉంటుందనే విషయాలు తనకు కొత్తని, ఆ గందరగోళంలో విజయ్ అందించిన సహకారం మరువలేనిదని ఆమె పలు సందర్భాల్లో గుర్తుచేసుకున్నారు.?

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.



APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

ప్రకాశం | సంపుటి : 02 | సంచిక : 162 | మంగళవారం 12- 05 - 2026 | పేజిలు : 4 | వెల. 2



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## విద్యార్థులను సత్కరించి అభినందన..కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణా రెడ్డి



**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్య మిత్ర మండలి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన అభినందన సభ నిర్వహించారు.కావలి పట్టణానికి చెందిన 11 ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించిన మొత్తం 33 మంది విద్యార్థిని విద్యార్థులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా సన్మానించి ప్రోత్సాహక బహుమతులనుఅందజేశారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి
హాజరయ్యారుఈకార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు ఆర్యవైశ్యమిత్రమండలిసభ్యులు, ఆలయ కమిటీ ప్రతినిధులు ఘన స్వాగతంను పలికారు. అనంతరంవిద్యార్థులకు పూలమాలలను వేసి, శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేసి అభినందించారు.

విద్యార్థులతల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలప్రధానోపాధ్యాయులను ఆయన
ప్రత్యేకంగాఅభినందించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అనేక సంస్కరణలు తీసుకువస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.

లిప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు మంచి మార్కులు సాధించి ప్రతిభ కనబరుస్తుండటం రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానానికి నిదర్శనమన్నారు.ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోందని, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివి ఉన్నత ఫలితాలు సాధించడం ఆనందంగా ఉందన్నారు. విద్యతోనే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తమ కుటుంబానికి,ఉపాధ్యాయులకు, పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. భవిష్యత్తులో డాక్టర్లు, ఇంజినీర్లు, ఐఏఎస్ అధికారులు, ప్రజాసేవకులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని విద్యార్థులకుసూచించారు. విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయుల కృషి ఎంతో ముఖ్యమని ఆయన కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎంతో శ్రమిస్తున్నారని ప్రశంసించారు. తల్లిదండ్రులు పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారిని ప్రోత్సహించాలని సూచించారు.ఈ అభినందన సభలో ఆర్యవైశ్య మిత్రమా మండలి ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు, విద్యార్థులతల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

## శ్రీవారిని దర్శించుకున్న వైసీపీ ఇన్చార్జి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్** ,తిరుమల లో కుటుంబ సమేతంగా శ్రీ వారిని మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ ధర్మపత్ని లక్ష్మీ కుమారులు వెంకట సాయి,లక్ష్మీనారాయణ దర్శిం చుకున్నారు.

## ఎమ్మెల్యే ఇంటూరి సమక్షంలో టిడిపిలో చేరిక



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం, కందుకూరు రూరల్,**ఉలవపాడు మండలం లోని, కరేడు పంచాయితీ, కొత్తపల్లిపాలెం గ్రామానికి చెందిన 10 వైసిపికుటుంబాల వారు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పై నమ్మకంతో స్వచ్ఛందంగా టిడిపి కార్యాలయానికి సోమవారంవచ్చారు. మత్స్యకార కుటుంబాలకు చెందిన పొన్నాడి శ్రీను, ఏడుకొండలు, బలరాం, నాగరాజు, వెంకటేశ్వర్లు, వంశీ, సుధాకర్, శ్రీను, బాలాజీ, రామ్ చరణ్ తదితరులు ఆయన సమక్షంలో పసుపు కండువాలను కప్పుకొని, తెలుగుదేశం పార్టీలో చేరారు.

## పొగాకు బేళ్ళకు మద్దతు ధర ఇవ్వాల్సిందే ! మాజీ ఎమ్మెల్యే దివి శివరాం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు ,**పట్టణంలోని పామూరు రోడ్ లో గల టుబాకో బోర్డు నెంబర్ 27 నందు పొగాకు బెళ్ళు కొనుగోలు జరుగుతున్న తీరును రైతు నాయకులతో కలిసి మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పొగాకు కొనుగోలు చేస్తున్న కంపెనీ ప్రతినిధులను ఉద్దేశించి ఆయనమాట్లాడుతూ రైతులకు మద్దతు ధర ఇవ్వాలని లేనిపక్షంలో రైతులతో కలిసి పొగాకు బోర్డును బాయ్ కట్ చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం పొగాకు కంపెనీలు సిండికేట్ అయి రైతులను దగా చేస్తున్నారని శివరాం ఆరోపించారు. త్వరలో రైతు నాయకులతో కలిసి పొగాకు కంపెనీల యాజమాన్యంతో సమావేశం అవుతామని , అప్పటికి రైతులకు న్యాయం జరగకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి రైతుల సమస్యను తీసుకెళ్లి పరిష్కారం అయ్యేంతవరకు రైతులకు అండగా ఉంటామని రైతులు ఎవ్వరూ అధైర్యపడవద్దని రైతులకు భరోసా ఇచ్చారు. ఆయన వెంట రైతు నాయకులు తానికొండ రమణయ్య , శివారెడ్డి , ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , తెలుగుదేశం పార్టీ కార్యకర్తల శిక్షణ శిబిరం మాజీ కో ఆర్డినేటర్ కాకర్ల మల్లికార్జున రావు , కందుకూరు నియోజకవర్గం తెలుగురైతు కమిటీ మీడియా కో ఆర్డినేటర్ దివి శ్రీధర్ బాబు తదితరులు ఉన్నారు.

## టంగుటూరు మండలంలోని వల్లూరు గ్రామంలో ది రైజింగ్ లైఫ్



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**టంగుటూరు మండలంలోని వల్లూరు గ్రామంలో ది రైజింగ్ లైఫ్ సామాజిక సంస్థ ఆధ్వర్యంలో నడక వ్యాయామాన్ని ప్రోత్సహించేందుకు "వల్లూరు వాకథాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటిసారిగా గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశేషమైన స్పందన లభించింది. గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మన జీవన విధానంలో నడక. ఎంత ఉపయోగకరమో ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు వివరించారుఈ కార్యక్రమాన్ని రైస్ కృష్ణ సాయి మరియు ప్రకాశం కాలేజ్ ట్రెజరర్ సిద్ధా భరత్ జెండా ఊపి ప్రారంభించి, 3కే నడక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.నడక అనంతరం ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నడక ప్రాముఖ్యతతో పాటు అధిక మొబైల్ వినియోగం వల్ల కలిగే ఆందోళన, నిద్ర సమస్యలు, తరచుగా మద్యపానం చేయడం వల్ల వచ్చే కాలేయం గుండె సంబంధిత ఆరోగ్య సమస్యలపై గుండె వైద్యులు, జనరల్ మెడిసిన్ వైద్యులు, సైకాలజిస్టు డాక్టర్లు ప్రజలకు అవగాహన కల్పించారు.నడక పోటీలో విజయం సాధించిన వారికి ఫిట్‌నెస్‌కు సంబంధించిన ఆకర్షణీయమైన బహుమతులనుఅందజేశారు.ఈ కార్యక్రమంలో సిద్ధా భరత్ , డాక్టర్ సందీప్ (సంగమిత్ర హాస్పిటల్, ఒంగోలు), డాక్టర్ పి.వి. రెడ్డి (నెల్లూరు), డాక్టర్ ప్రసాద్ సృజన (ఒంగోలు), కె. సింగయ్య, రేవతి బీకే (ఓం శాంతి టీమ్, ఒంగోలు) తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనగర్ సందర్శించిన ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**గృహ , పట్టణ వ్యవహారాల కమిటీ స్టడీ టూర్ లో భాగంగాశ్రీనగర్ లోని జీలం రివర్ ఫ్రంట్, లాల్ చౌక్ పబ్లిక్ స్క్వేర్, అమీరా కడల్ పాదచారుల వద్ద క్షేత్ర సందర్శనవంతెన, బలిదాన్ స్తంభ్ వంటి పలు ప్రదేశాలను కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి సందర్శించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 10వ తరగతిఆర్యవైశ్య ఆణిముత్యాలకు ఘన సన్మానం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్**, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు కోట వెంకట నరసింహం కోఆర్డినేషన్ తో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణమండపం లో కందుకూరు నియోజకవర్గం లో 2025-26సం పదవ తరగతి నందు ప్రతిభ కనబరిచిన ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థులను ఘనంగా సన్మానించారు. వారికి అతిథులు,నగర ఆర్యవైశ్య దాతల చేతుల మీదుగా వారిని ఘనంగా సన్మానించి బహుమతి అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు కోట వెంకట నరసింహం,ప్రముఖ న్యాయవాది కొత్తూరి హరి కోటేశ్వరరావు,ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, శ్రీ సత్య సాయి జ్యువెలర్స్ ప్రొప్రైటర్ కాకుమాని ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థుల్లో పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారికి గత సంవత్సరం నుండి నగర ఆర్యవైశ్యుల సహాయ సహకారంతో ఆర్యవైశ్య ఆణిముత్యాలకు సన్మానం చేయడం ఒక మంచి కార్యక్రమని, ఇలా చేయడం వలన వారిలో ఉత్సాహం మిగిలిన వారిలో పట్టుదల పెరుగుతుందని అన్నారు.సమాజంలో ఇబ్బంది పడుతున్న వారికి శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ వారు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. ఇవేకాక వివిధ రంగాల్లో నైపుణ్యం ప్రదర్శించిన వారికి ఈ సొసైటీ ద్వారా సేవలు అందించామని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల మాట వింటూ శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థితికి వెళ్లి సమాజానికి మరిన్ని సేవలు అందించాలని అన్నారు.సేవా కార్యక్రమాలలో ముందుగా మన ఆర్యవైశ్యులే ప్రాధాన్యత వహించాలని అన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ రవ్వా అరుణ, ట్రెజరరీ జయవరపు కనకమహాలక్ష్మి,సొసైటీ అడ్వైజరి మెంబర్స్ వెంకట సాయిలక్ష్మి,వెంకట సాయి దుర్గ, జరుగుమల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోటా కిషోర్,ఈ.సి.మెంబర్లు కోట వెంకటేశ్వర్లు, మోదడుగు శ్రీనివాసరావు, తాత వెంకట నాగ కార్తీక్, సభ్యులు జయవరపు కిషోర్, పాలూరి వెంకటప్రసాద్,కృష్ణాలయం ప్రెసిడెంట్ గొల్ల వెంకన్న, ఇస్కాల మురళి, ఉపాధ్యాయురాలు శికాకొల్లు ప్రసన్న కుమారి,నల్లమల్లి వెంకట ప్రసాద రావు,కంకణాల వెంకటేశ్వర్లు,పబ్బిశెట్టి వరదరాజ,వేమూరి సుధాకర్, తదితర ఆర్య వైశ్యులు, విద్యార్థుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బీసీ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే కు ఘన నివాళి.



**క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట (ప్రతినిధి.జి.ఎం.కె. గాంధీ.)**–పట్టణం లోని స్థానిక పెద్ద చెరువులో బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జ్యోతిరావు పూలే కి 1888 మే 11వ తేదీన పూణేలో లక్షలాదిమంది పాల్గొన్న బహిరంగ సభలో దేశంలోనే మొట్టమొదటిగా మహాత్మా అనే బిరుదు అంకితమైన రోజును పురస్కరించుకొని సంఘ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బాగున్నల శ్రీను మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 1927లో జన్మించి సావిత్రిబాయి పూలే ని వివాహమాడిన తర్వాత ఇరువురు దంపతులు సమాజ శ్రేయస్సు కోసం, మహిళా విద్య కోసం, వితంతువుల వివాహాల కోసం,మహిళా విద్యా ప్రాధాన్యత కోసం అణగారిన కులాల అభివృద్ధి కోసం పాటుపడిన సామాజిక ఉద్యమకారులు మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు అని కొనియాడారు. రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు ఆధ్వర్యంలో మే 17వ తేదీ ఆదివారం విజయవాడలో బెంజ్ సర్కిల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరుగు బిసి మేధో సదస్సుకు పల్నాడు జిల్లా నుండి బీసీ సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ఉద్యోగస్తులు వేలాదిగా తరలివచ్చి బీసీ మేధో సదస్సును జయప్రదం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది గోదా జాన్ పాల్ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి మహాత్మా బిరుదాంకితులు జ్యోతిరావుపూలే అని అన్నారు.ఆంధ్రప్రదేశ్ లో జ్యోతిరావు పూలే పేరు మీద అనేక విద్యాసంస్థలు,ప్రభుత్వ సంస్థలకు నామకరణం చేయాలని కోరారు. అనంతరం మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్ పాల్ కు చిరు సత్కారం చేసారు. విసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు పోతర్లంక రవికుమార్, ఓబిసి ఎంప్లాయిస్ అధ్యక్షులు తన్నీరు రాయల్ బాబు,జన జాగృతి మండలి అధ్యక్షులు పిడతల రమాదేవి,బీసీ సంక్షేమ సంఘం యువజన నాయకులు సుతారం విశ్వేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు వి.శ్రీరాములు, రొంపిచర్ల మండల అధ్యక్షులు గాలి. సాంబశివరావు, ముదిరాజ్ సంఘం నాయకులు,బిళ్ళకంటి. శ్రీనివాసరావు, నియోజకవర్గం ఉపాధ్యక్షులు సరికొండ. తిమ్మరాజు,కృష్ణ బలిజ సంఘం నాయకులు బత్తుల వెంకట రాజశేఖర్,రజక సంఘ నాయకులు ముట్టుకూరు బుజ్జి, గార్లపాటి ప్రసన్నకుమార్,రిటైర్డ్ ఉద్యోగ సంఘ నాయకులు అమరోజు వెంకటేశ్వర్లు,తదితర బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## లిడ్ క్యాప్ భూములను కబ్జా చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు కట్టాలి... ఏపీ చర్మకారుల సేవా సంఘం.



పెదకూరపాడు... లిడ్ క్యాప్ భూములను కబ్జా చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు కట్టాలని ఆంధ్రప్రదేశ్ చర్మకారుల సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి గార్లపాటిదాసు డిమాండ్ చేసినారు. రాష్ట్ర అధ్యక్షులు బుల్ల రాజారావు పిలుపుమేరకు సోమవారం పెదకూరపాడు నియోజకవర్గము పెదకూరపాడులో ఏపీ చర్మకారుల సేవా సంఘం కార్యాలయంలో మండల అధ్యక్షులు మందడపు నాగయ్య ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశంలో గార్లపాటి దాసు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సొంత జిల్లా అయిన తిరుపతి లో చంద్రగిరి నియోజకవర్గము శాసనసభ్యులు పులివర్తి నాని ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ తిరపతి రూరల్ మండలం చైతన్య పూరి పంచాయతీలో సర్వేనెంబర్ 72/2 ఏ లో ఒక ఎకరం 11 సెంట్లు లిడ్ క్యాప్ కు సంబంధించిన భూమిని కబ్జా చేయడానికి గిరిధర్. రామ్మూర్తి. గోవిందు. అనే కబ్జాదారులు శనివారం జెసిబిలుతో వచ్చి చదును చేయడం ముఖ్యమంత్రికి స్థానిక శాసనసభ్యులకు కనిపించడం లేదా అని అన్నారు. స్థానిక తిరుపతి మాదిగ లిడ్ క్యాప్ భూములు పరిరక్షణ కమిటీ నేతలు వెంటనే తిరుచానూరు పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు వెళ్లి అక్కడ సదును చేస్తున్న జెసిబిలను స్టేషన్కు తరలించగా గిరిధర్. రామ్మూర్తి. గోవింద్. ఈ భూమికి సంబంధించిన డాక్యుమెంట్స్ మా వద్ద ఉన్నాయని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. లిడ్ క్యాప్ భూమికి సంబంధించి పట్టాలు సృష్టించిన వారిపై లేదా పట్టా ఇచ్చిన వారిపై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో లిడ్ క్యాప్ భూములు కబ్జాకు గురవుతున్న లిడ్ క్యాప్ ఎండి సెక్రటరీ మరియు లిడ్ క్యాప్ చైర్మన్ లకు భూములను పరిరక్షించాల్సిన బాధ్యత లేదా అని అన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన వారు సాగు చేసుకుంటున్నా భూములలో దౌర్జన్యంగా స్థానిక నాయకులు గ్రావెల్ తోలుకోవడం లేదా కబ్జా చేయడం రాష్ట్రంలో ప్రతి చోట ఎక్కడో ఒక చోట జరుగుతూనే ఉన్నది. అప్పటి ప్రభుత్వం మాదిగ చర్మకారులను అభివృద్ధి చేయడానికి రాష్ట్రంలో లిడ్ క్యాప్ కు వందల ఎకరాలను లిడ్ క్యాప్ కు అప్పగించినారు. కూటమి ప్రభుత్వం ఆ భూములను అభివృద్ధి చేయకుండా చర్మకారులను విస్మరించటం తగదన్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్ లిడ్ క్యాప్ భూములను విచారణ చేసి కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ చర్మకారుల సేవా సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడుతామని గార్లపాటి దాసు తెలిపినారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిలకా భాస్కరరావు. పెదకూరపాడు నియోజకవర్గము కన్వీనర్ కంచర్ల అచ్యుతరావు పాల్గొన్నారు.



## రామకృష్ణకు పరామర్శ మాజీ ఎమ్మెల్యే దివి శివరాం

**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** మండలంలోని మండలం శాఖవరం గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్లమూడి రామకృష్ణ ఇటీవల మోకాలుకు సికింద్రాబాద్ లోని షైన్ హాస్పిటల్ లో శస్త్రచికిత్స చేయించుకునిఇంటిదగ్గర విశ్రాంతితీసుకుంటున్నారు .విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం శాఖవరం గ్రామంలోని రామకృష్ణ నివాసానికి చేరుకొని ఆయన పరామర్శించారు. రామకృష్ణకు మోకాలుకు జరిగిన శస్త్రచికిత్స ఎలా జరిగింది, ఎంత ఖర్చు అయింది అనే విషయాన్ని ఆయన తెలుసుకున్నారు. డాక్టర్ ఇచ్చిన సలహా మేరకు తగు జాగ్రత్తలను తీసుకొని మందులను తీసుకోవాలని , త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు శిక్షణ శిబిరం మాజీ కోఆర్డినేటర్ కాకర్ల మల్లికార్జున రావు , కందుకూరు నియోజకవర్గం తెలుగురైతు కమిటీ మీడియా కోఆర్డినేటర్ దివి శ్రీధర్ బాబు , వలేటివారిపాలెం మండలం తెలుగు రైతు అధ్యక్షులు తాటికొండ రమణయ్య , శివారెడ్డి , వడ్లమూడి పాండురంగారావు , వడ్లమూడి శ్రీహరిరావు , కోరాకుల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## ఠాగూర్ గ్రంథాలయం లో వేసవి శిక్షణ



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**మహాత్మ గాంధీ రోడ్ లోని ఠాగూర్ గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులకు విశేష స్పందన కలుగుతుంది. ఈరోజు ఈ కార్యక్రమానికి సుజాత గారు ముఖ్య అతిథిగా విచ్చేసి చిన్నారులకు టూత్ పిక్ మీద 11.5.26 ఠాగూర్ గ్రంథాలయం విజయవాడ అని రాసి చూపించారు. అనంతరం పుచ్చకాయ మీద జాతీయ జెండా చిత్రీకరించి చూపించారు. ఆమె మాట్లాడుతూ దేశభక్తికి సృజనాత్మకత తోడైతే ఏమైనా అద్భుతాలు చేయవచ్చునని ,ఆమె అలానే ఇంటిలో ఉండి 76వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా 76 రకాల గింజలతో దేశ పటాన్ని చేశానని విద్యార్థులు మీరు కూడా మీ ఆలోచనలకు పదును పెట్టి ఏదో ఒకటి తయారు చేయటం అలవాటు చేసుకుని ఆ చేసిన దాన్ని ప్రదర్శన ద్వారా పేపర్లకి మీడియాకి ఇచ్చినట్లయితే వాళ్లే మనల్ని ఒక దశకు తీసుకువెళతారని నేను అదేవిధంగా గిన్నిస్ అవార్డు తీసుకున్నానని విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి విద్యార్థి వేసవి సెలవుల్లో మొబైల్, టీవీలు చూడకుండా మీ ఇంటిలో ఉండే వస్తువుల మీదే బియ్యపు గింజ మీద రాయటం అలవాటు చేసుకుంటే అదే వస్తుంది ముందుగా మీ పేరు రాయడం నేర్చుకోండి అలా రాసేటప్పుడు ఊపిరీ బి గబట్టాలి, చెయ్యి వణ క కూడదు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాలు రమాదేవి సిబ్బంది వై ధనలక్ష్మి, రిసోర్స్ పర్సన్ దేవ్ గారు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## ప్రజలకు సత్వర సేవలను అందించాలి ! ఎం ఎల్ ఏ ఇంటూరీ



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**తహసీల్దార్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రీవెన్స్ లో వచ్చిన అర్జీలను వాటిలో ఎన్ని పరిష్కరించారు, పెండింగ్ లో ఎన్ని ఉన్నాయి అనే అంశాలపై దృష్టి పెట్టారు. అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని తహసిల్దార్ మధుసూదన్ రావును ఆదేశించారు. కొంతమంది వీఆర్వోలు విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటున్నట్లు, అర్జీదారులను పదేపదే తిప్పుకుంటున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటివారు వెంటనే తమ పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. రెవిన్యూ సమస్యల పట్ల, బాధ్యతగా వ్యవహరించి పనిచేయాలని సూచించారు.

## 108 వాహనంకు దారి ఏది!





**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణంలోని ఏరియా వైద్యశాలలో వాహనాలకు పార్కింగ్ స్థలంను కేటాయించాలని పలువురు కోరుతున్నారు. పార్కింగ్ స్థలం లేనందున ఎక్కడబడితే అక్కడ వాహనాలను పార్కింగ్ చేసి రోగులు , తదితరులు వెళ్లిపోతున్నారు. అత్యవసర సమయాలలో 108 వాహనం రాకపోకలను చేయాలంటే వాహనాలు అడ్డ ,దిడ్డముగా ఉండడం వలన రోగులు నా నా అగచాట్లు పడుతున్నారు. మెయిన్ గేటు దక్కిన దక్షిణం వైపున స్థలంలో గ్రావెల్ ను ఏర్పాటు చేస్తే వాహనాలకు పార్కింగ్ స్థలమును కేటాయించాలని పలువురు కోరుతున్నారు.

## అక్రమ లే-అవుట్లు, నిర్మాణాలపై కఠిన చర్యలు చేపట్టండి - పల్నాడు జాయింట్ కలెక్టర్ సంజనా సింహా.



**క్రైమ్ కౌంటర్ :?నరసరావుపేటప్రతినిధి. జి.ఎం.కె. గాంధీ.** )పల్నాడు జిల్లాలో అనుమతులు లేని అనధికార భవన నిర్మాణాలు మరియు అక్రమ లే-అవుట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంజనా సింహా అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని ఆర్డీవోలు, డిపిఓ,డిఎల్ డివోలు, ఎంపీడీవోలు మరియు పంచాయతీ కార్యదర్శులతో అక్రమ లే అవుట్లపై వెబెక్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.

?ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏపీ మెట్రోపాలిటన్ రీజియన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చట్టం-2016 ప్రకారం అనధికార లే-అవుట్లను గుర్తించి, వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో పంచాయతీ కార్యదర్శులది కీలక పాత్ర అన్నారు. ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్ నంబర్ 5 ద్వారా స్థానిక సంస్థలకు ఈ చట్టంలోని పలు సెక్షన్ల కింద ప్రత్యేక అధికా రాలను కల్పించిందని, దీనిని ఉపయోగించుకొని నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న పనులను నిలుపుదల చేయడం,సీలింగ్ మరియు కూల్చివేత ఉత్తర్వులు జారీ చేయడంలో వెనకాడకూడదని స్పష్టం చేశారు.

?ఆమోదించబడిన ప్లాన్లకు భిన్నంగా నిర్మాణాలు చేపడుతున్న వారిని నియంత్రించేందుకు క్షేత్రస్థాయిలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలన్నారు. కేవలం చర్యలు తీసుకోవడమే కాకుండా పౌరులు ఏదైనా స్థలం లేదా భవనం కొనుగోలు చేసే ముందే సంబంధిత అనుమతులను తీసుకొని సరిచూసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.శాఖల మధ్య సమన్వయం మరియు పటిష్టమైన పర్యవేక్షణ ద్వారానే అనధికార నిర్మాణాలకు అడ్డుకట్ట వేయగలమని తద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచి ప్రజలకు మెరుగైన అభివృద్ధి కార్యక్రమాలు అందించవచ్చని ఆమె పేర్కొన్నారు.?ఈ సమీక్షా సమావేశంలో నరసరావుపేట ఆర్డీవో పి.బాలకృష్ణ,సత్తెనపల్లి ఆర్డీవో శ్రీరాములు, గురజాల ఆర్డీవో మురళీకృష్ణ, డి.ఎల్.డి.వోలు వెంకట్ రెడ్డి,గబ్రూ నాయక్ మరియు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్య నేతలతో భేటీ అయ్యే అవకాశం..



**అమరావతి, మే 11 క్రైం కౌంటర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొద్దిరోజుల క్రితం శస్త్ర చికిత్స చేయించుకున్న సంగతి తెలిసిందే. వైద్యుల సూచన మేరకు ఆయన ప్రస్తుతం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో పూర్తి విశ్రాంతిలో ఉన్నారు. చాలా రోజుల తర్వాత పవన్ మళ్లీ పార్టీ కార్యకలాపాలపై దృష్టి సారించారు. ఈ రోజు (సోమవారం) సాయంత్రం ఆయన మంగళగిరి పార్టీ కార్యాలయానికి వెళ్లనున్నట్లు సమాచారం. సమయాన్ని బట్టి జనసేన ముఖ్య నేతలతో భేటీ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.

మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో నూతనంగా ఎంపిక చేసిన జనసేన పార్టీ వివిధ కమిటీ సభ్యుల సమావేశం జరగనుంది. ఈ రోజు భేటీలో ఆ సమావేశానికి సంబంధించిన అంశాలపై పవన్ చర్చించే అవకాశ ఉంది. మంగళవారం జరగనున్న సమావేశంలో పాల్గొని.. స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ బలోపేతంపై పవన్, నాదెండ్ల మనోహర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు. ఈ రోజు రాత్రి లోపు జనసేన రాష్ట్ర కమిటీలు, అనుబంధ విభాగాలను ప్రకటించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జనసేన నేతల్లో ఉత్కంఠ నెలకొంది.

పవన్‌ను పరామర్శించిన ప్రధాని మోదీ..

ఆదివారం హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ ఉప ముఖ్యమంత్రి పవన్ ఇంటికి వెళ్లారు. పవన్‌ను పరామర్శించారు. పవన్ ఆరోగ్య పరిస్థితి గురించి ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నారు. 'ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయవద్దు. ప్రజా జీవితంలో ఉన్నవారు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. మీరు ప్రజలకు మరింత విస్తృతంగా సేవలు అందించాల్సిన అవసరం ఉంది' అని పవన్ కల్యాణ్‌కు ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను మోదీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు.

# టీటీడీ అధికారుల తీరుపై అభ్యర్థుల ఆగ్రహం



**క్రైం కౌంటర్ న్యూస్,మే 11:** టీటీడీలో ఇంజనీరింగ్ విభాగంలో ఖాళీల భర్తీకి నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాల మార్పుపై అభ్యర్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక అభ్యర్థి మూడు రెండు, మూడు విభాగాల్లో దరఖాస్తు చేసుకుంటే వారికి ఒకేచోటు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ముందుగా చెప్పిన అధికారులు.. చివరి నిమిషంలో వాటిని మార్చేశారు. ఏఈఈ(సివిల్), ఏఈఈ(ఎలక్ట్రికల్), ఏఈ (సివిల్), ఏటీవో(సివిల్) మొత్తం 45 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు. దీనికి రాష్ట్రవ్యాప్తంగా 39వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరికి ఆది, సోమవారాల్లో 93 కేంద్రాల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్షల నిర్వహణకు చర్యలు చేపట్టారు. తొలుత 6వ తేదీన హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకున్నప్పుడు ఒక్కో అభ్యర్థి మూడు పరీక్షలు రాసినా ఒకే పరీక్ష కేంద్రంలో పరీక్ష ఉంటుందని ప్రకటించారు. అయితే ఆదివారం అభ్యర్థులు పరీక్ష రాస్తున్న సమయంలో ఇన్విజిలేటర్లు రేపటి పరీక్ష కేంద్రం మార్చారని, హాల్ టికెట్లు మరోమారు చూసుకోవాలని సూచించారు. దీంతో అభ్యర్థులు ఒక్కసారిగా షాక్ తిన్నారు. కడప జిల్లాలోని ఒక పరీక్ష కేంద్రంలో పరీక్ష రాసిన వ్యక్తికి సోమవారం కుప్పంలో మరో పరీక్షకు హాజరు కావాల్సి ఉంది. పరీక్ష ఉదయం 9 గంటలకే ప్రారంభం అవుతుంది. అధికారులు జారీ చేసిన ప్రకటనలో పరీక్షకు రెండు గంటల ముందుగానే అభ్యర్థులు కేంద్రం వద్దకు రావాలని సూచించారు. అంటే పరీక్ష రాసిన అనంతరం మళ్లీ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకుని, అందులో తమకు వచ్చిన కేంద్రాన్ని చూసుకుని అంతదూరం సకాలానికి చేరుకోవాల్సి ఉంది. ఇది ఎంతో వ్యయప్రయాసలతో కూడినదని అభ్యర్థులు వాపోతున్నారు. ఒక్క రాయలసీమ ప్రాంతంలోనే ఈ పరిస్థితి ఉందని చెబుతున్నారు.

# ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు సాంకేతికత

**క్రైం కౌంటర్ న్యూస్,మే 11:** ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ జీవన ప్రమాణాలున్న టాప్ 100 నగరాల్లో మన రాష్ట్రం నుంచి కనీసం రెండు నగరాలు ఉండేలా ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించింది. ఈ నేపథ్యంలో 'చెత్త నుంచి సంపద' అనే విధానంతో సర్క్యులర్ ఎకానమీని బలోపేతం చేస్తూ, పర్యావరణానికి మేలు చేసే పద్ధతులను అమలు చేయనుంది. దీని లో భాగంగా ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు అత్యాధునిక సాంకేతికతను వినియోగించనున్నారు. ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు-2026ను పకడ్బందీగా అమ లు చేయాలని అధికారులకు ప్రభుత్వం సూచించింది. జూన్ 15 నాటికల్లా భారీ స్థాయిలో చెత్తను ఉత్పత్తి చేసే వారిని గుర్తించి ఆన్‌లైన్ పోర్టల్‌లో తప్పనిసరిగా రిజిస్టర్ చేయించాలని, స్వయం సహాయక సంఘాలు, స్థానిక వ్యాపారుల ద్వారా సర్క్యులర్ ఎకానమీని ప్రోత్సహించాలని దిశా నిర్దేశం చేసింది. పల్లెలు, పట్టణాల మధ్య వ్యత్యాసం లేకుం డా డంపింగ్ యార్డులు, చెత్త ప్రాసెసింగ్ యూనిట్లను అనుసంధానం చేయాలని స్పష్టం చేసింది.

50 శాతం పచ్చదనం లక్ష్యం

పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచే లక్ష్యంతో పనిచేస్తున్నామని, డీప్ టెక్ పాలనతో పారదర్శకతను పెంచుతున్నామని మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు స్వచ్ఛ సర్వేక్షణ్-2025లో జాతీయ స్థాయిలో మన రాష్ట్రానికి అత్యుత్తమ ర్యాంకులు వచ్చేలా చర్యలు తీసుకున్నారు. దీనికోసం ఇప్పటికే జాతీయ ర్యాంకింగ్స్ సాధించే సత్తా ఉన్న 46 మున్సిపాలిటీలను ఎంపిక చేసి, రాష్ట్ర స్థాయి పీఎంయూ బృందాల ద్వారా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కోసం వాష్ ఐ, సాహస్, ఏఐఐఎల్ఎ?సజీ సంస్థల సహకారంతో 35 వేల మందికి పైగా సిబ్బందికి శిక్షణ ఇచ్చి ప్రజల్లో అవగాహన కల్పించారు. స్వచ్ఛ ర్యాంకుల్లో మెరుగైన ఫలితాల కోసం ఇంటింటి నుంచి చెత్త సేకరణ, మూలం వద్దే చెత్తను వేరుచేయడం వంటి అంశాలకు వంద శాతం ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రస్తుత ర్యాంకింగ్‌లో గుంటూరు, విశాఖపట్నం, కోనసీమ జిల్లాలు ముందు వరుసలో ఉన్నాయి.

ప్రైవేట్ భూ సేకరణ

ఆయా ప్రాజెక్టులకు అవసరమైన 89.44 ఎకరాల ప్రైవేట్ భూమిని వెంటనే సేకరించాల్సిన అవసరముందని అధికారులు చెబుతున్నారు. దీనికిగాను రూ.326.49 కోట్ల మేరకు ఖర్చవుతాయని తెలిపారు. అలాగే ప్రతి నెలా 10, 20వ తేదీల్లో స్థానిక సంస్థల పరిధిలో తప్పనిసరిగా ఈ-వేస్ట్ సేకరించేలా చర్యలు తీసుకున్నారు. ఈ పనులన్నీ సజావుగా జరిగేలా కలెక్టర్ల అధ్యక్షతన మున్సిపల్, పంచాయతిరాజ్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, సమీక్ష నిర్వహించాలని మున్సిపల్ శాఖ ఆదేశించింది. దీంతో పాటు పరిశ్రమలశాఖ సహకారంతో



రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేకంగా సర్క్యులర్ ఎకానమీ పార్కులను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే అనకాపల్లి, నెల్లూరు, కర్నూలు, కడప, పల్నాడు, నంద్యాల వంటి జిల్లాల్లో సుమారు 590 ఎకరాలకు పైగా భూములను దీనికి కేటాయించారు. పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకొచ్చే సంస్థలకు ప్రత్యేక రాయితీలు కూడా అందిస్తున్నారు.

జూన్ నాటికి..

జూన్ నాటికి రాష్ట్రంలోని అన్ని పట్టణాల్లో వంద శాతం ఇంటింటి నుంచి చెత్త సేకరణ చేయడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ లక్ష్య సాధన కోసం పర్యావరణ అనుకూలమైన ఈ-ఆటోలను అందుబాటులోకి తెచ్చారు. ఇప్పటికి 501 వాహనాలకు అనుమతులివ్వగా, నెల్లూరు మున్సిపాలిటీలో తొలి విడతగా 30 వాహనాలతో సేవలు ప్రారంభమయ్యాయి. దశాబ్దాలుగా పట్టణాల్లో పేరుకుపోయిన చెత్త గుట్టల తొలగింపులో కూడా వేగం పెంచారు. రాష్ట్ర వ్యాప్తంగా 152 లక్షల టన్నుల చెత్తలో ఇప్పటికే 118 లక్షల టన్నులకు పైగా చెత్తను తొలగించారు. జూన్ నాటికి ఈ ప్రక్రియను వంద శాతం పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. వ్యర్థాల నిర్వహణను మరింత పకడ్బందీగా చేపట్టేందుకు కొత్తగా 107 ఇంటిగ్రేటెడ్ ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. వీటితో పాటు 148 మురుగునీటి శుద్ధి కేంద్రాలను అక్టోబరు నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు.

అపార్ట్‌మెంట్లలో బయో-డైజెస్టర్లు

అపార్ట్‌మెంట్లు, హోటళ్లు, ఫంక్షన్ హాళ్ల లాంటి భారీగా చెత్తను ఉత్పత్తి చేసే వారిని సర్వే ద్వారా గుర్తించి, కొత్త నిబంధనల ప్రకారం వారి ఆవరణల్లోను చెత్తను కంపో?స్టగా మార్చే బయో-డైజెస్టర్లను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. దీనికోసం తయారీ సంస్థలతో మాట్లాడి తక్కువ ధరకే ఆ యంత్రాలు అందేలా ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామని మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్ కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

# అగ్రి డైరెక్టర్ మనజీర్ జిలానీ వెల్లడి



**క్రైం కౌంటర్ న్యూస్,మే 11:** ఈ ఏడాది ముంద స్తు నీటి విడుదల నేపథ్యంలో ఇప్పటి నుంచే ఖరీఫ్ సన్నద్ధతపై దృష్టి సారించాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ మనజీర్ జిలానీ జిల్లా వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం చూపే మెట్ట ప్రాంతాల్లో ప్రత్యామ్నాయంగా కంటింజెన్సీ ప్లాన్‌తో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఆదివారం జిల్లా వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముందస్తు నీటి విడుదలపై రైతులకు అవగాహన కల్పించి, ముందుగా సాగు చేపడితే.. పంట కోత సమయంలో ప్రకృతి వైపరీత్యాల నుంచి తప్పించుకోవచ్చని, ఏపీ ఎయిమ్స్ యాప్‌ను రోజూ గమనించాలని, ఫార్మర్స్ యాప్‌ను ప్రతి రైతు డౌన్‌లోడ్ చేసుకునేలా చూడాలని, రైతులందరినీ రైతు రిజిస్ట్రీలో నమోదు చేయించాలని సూచించారు. సోమశిల, కండలేరు ప్రాజెక్టుల నీటి విడుదలపై నెల్లూరు, తిరుపతి జిల్లా అధికారులు మాట్లాడుతూ గతేడాది కన్నా ఈసారి ముందుగానే నీటిని విడుదల చేశారని, ఈనెల 25లోపు వరి నాట్లు పూర్తవుతాయని చెప్పారు.

# సీఎం ఆదేశాల అమలుపై పోలీసు, రవాణా శాఖ అధికారుల మీనమేషాలు

**క్రైం కౌంటర్ న్యూస్,మే 11:**"రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలకు బ్రేకులు పడాల్సిందే! అందుకు అవసరమైన అన్ని పరికరాలూ కొనుగోలు చేయండి' అని గతేడాది చివర్లో సీఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారు. బ్లాక్ స్పాట్‌లను మరమ్మతులు చేయాలని రోడ్లు, భవనాల శాఖను.. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు స్పీడ్ గన్స్, బ్రీత్ ఎనలైజర్లు, సీసీ కెమెరాలు, బారికేడ్లు వంటివి కొనుగోలు చేయాలని పోలీసు, రవాణా అధికారులకు స్పష్టం చేశారు. అయితే పరికరాల కొనుగోలులో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. టెండర్లు పిలవకుండా చోద్యం చూస్తున్నారు. ఓవైపు పోలీసులు వాహనదారుల నుంచి ఫైన్‌ల రూపంలో వసూలు చేసిన సొమ్ము, మరోవైపు రవాణాశాఖ వాహనాలపై రోడ్ సేఫ్టీ సెస్ రూపంలో వసూలు చేస్తున్న కోట్ల రూపాయలు ఉన్నప్పటికీ.. ఈ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. పోలీసు, రవాణా శాఖలు టెండర్లు పిలిచే బాధ్యతను ఏపీటీఎస్‌పైకి నెట్టేయాలని చూడగా.. ఆర్థిక శాఖ నుంచి క్లియరెన్స్ లభిస్తేనే టెండర్లకు వెళ్తామని ఏపీటీఎస్ అంటోంది. దీంతో ఆర్థిక శాఖ చుట్టూ తిరుగుతున్నా అక్కడి అధికారులు పట్టించుకోవడం లేదని తెలుస్తోంది.వేలాది మంది ప్రాణాలు గాలికి..

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల్లో ఏటా వేలాది మంది ప్రాణాలు కోల్పోతుండగా.. అంతకంటే ఎక్కువ సంఖ్యలో క్షతగాత్రులవుతున్నారు. నిర్లక్ష్యం, అతివేగం, సీటు బెల్ట్ పెట్టుకోకపోవడం, హెల్మెట్ ధరించకపోవడం, మద్యం సేవించి వాహనం నడపడం, సెల్‌ఫోన్ డ్రైవింగ్ వల్ల వేలాది మంది ప్రాణాలు రోడ్లపైనే పోతున్నాయి. గత పదేళ్లలో రాష్ట్రంలో ఏటా సుమారు 23 వేల రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటే.. దాదాపు 8,750మంది ప్రాణాలు కోల్పోతున్నారు. క్షతగాత్రుల సంఖ్య ఏటా 27వేల వరకూ ఉంటోంది. 2014లో 7862గా ఉన్న మరణాల సంఖ్య.. 2024లో 8158కు పెరిగింది.




రోడ్ సేఫ్టీ అథారిటీ ఉన్నా..

ప్రయాణికులు, వాహనదారుల భద్రత కోసం పోలీసు శాఖలో డీజీపీ ర్యాంకు అధికారి ఛైర్మన్‌గా ఉండే రోడ్ సేఫ్టీ అథారిటీ ఒకటి ఉంటుంది. పోలీసులు వాహనదారులకు రాసే చలానాల సొమ్ములో 40 శాతాన్ని ఈ అథారిటీ ద్వారా ఖర్చు చేసి, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు గతంలో స్పష్టంగా చెప్పింది. అయితే రాష్ట్రంలో ఆ పరిస్థితి గత కొన్నేళ్లుగా కనిపించడం లేదు. ఇక రవాణా శాఖ అయితే ప్రమాదాలు జరిగినప్పుడు హడావుడి చేయడం మినహా నిరంతర రక్షణ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కర్నూలు, మార్కాపురం బస్సు ప్రమాదాల ఘటనల తర్వాత ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి.. ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేయడం తప్ప.. మరేమీ జరగడం లేదు. ప్రతి మూడు నెలలకు ఒకసారైనా ఇలాంటి చర్యలు చేపడితే.. పరిస్థితిలో మార్పు వచ్చే అవకాశం లేకపోలేదు.

అన్నీ ఉన్నా.. ఫలితం శూన్యం

పరికరాల కొనుగోలుకు నిధులు అందుబాటులో ఉంటేనే టెండర్లు పిలుస్తామంటూ ఏపీటీఎస్ అధికారులు చెబుతున్నట్లు తెలిసింది. అందుకు ఆర్థిక శాఖ నుంచి ఆమోదం లభించాల్సి ఉందని స్పష్టం చేస్తున్నారు. దీంతో ఆర్థిక శాఖ చుట్టూ పోలీసు, రవాణా అధికారులు తిరుగుతున్నా అక్కడి అధికారులు పట్టించుకోవడం లేదని సమాచారం. వాహనదారులు జరిమానాలు చెల్లిస్తున్నా, కొనుగోలుదారులు రోడ్ సేఫ్టీ సెస్ కడుతున్నా, రోడ్డు ప్రమాదాల కట్టడికి సీఎం ఆదేశాలిచ్చినా, అందుకు పోలీసు, రవాణా అధికారులు సిద్ధంగా ఉన్నా ఫలితం మాత్రం కనిపించడం లేదు.

నిధులు ఉన్నా.. కొనుగోళ్లకు గ్రహణం

పోలీసు శాఖ వాహనదారుల నుంచి జరిమానాల రూపంలో వసూలు చేసిన నిధుల్లో 40 శాతం రోడ్ సేఫ్టీకి వినియోగించాలన్న సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు.. పోలీసు శాఖ సమారు రూ.40 కోట్లు పక్కనబెట్టింది. అయితే బ్రీత్ ఎనలైజర్లు, స్పీడ్ గన్స్, బారికేడ్లు, సీసీ కెమెరాల కొనుగోలుకు టెండర్ మాత్రం పిలవడం లేదు. అదేవిధంగా రవాణా శాఖకు కేంద్రం ఇచ్చిన నిధులతో పాటు రాష్ట్రంలో వాహనాల కొనుగోలుపై రోడ్ సేఫ్టీ సెస్ రూపంలో వసూలు చేస్తోన్న సొమ్ము ఏడాదికి రూ.300 కోట్లకు పైనే వస్తోంది. ప్రస్తుతానికి ఆ డబ్బులు రూ.20 కోట్లకు పైగానే రవాణా శాఖ ఖాతాలో ఉన్నాయి. అయినా టెండర్లు పిలిచి తగిన పరికరాలు కొనుగోలు చేసేలా చర్యలు మాత్రం కానరావడం లేదు.

జెమ్ పోర్టల్ వద్దు.. ఏపీటీఎస్ ముద్దు! రాష్ట్ర విభజన తర్వాత గత చంద్రబాబు ప్రభుత్వంలో రవాణా, పోలీసు శాఖలు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని జెమ్ పోర్టల్‌లో ధరలు పరిశీలించి అందుకు అనుగుణంగా కొనుగోళ్లకు టెండర్లు పిలిచేవి. ఇప్పుడు మళ్లీ చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నా, ఆయన ఆదేశాల అమలుకు మాత్రం వెనుకడుగు వేస్తున్నాయి.

# సినిమా



## నయనతార కామెంట్స్..

సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేసింది హీరోయిన్ నయనతార. తక్కువ సమయంలోనే తనకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకున్న ఆమె.. ఇప్పుడు తెలుగు ప్రేక్షకులకు లేడీ సూపర్ స్టార్ గా సుపరిచితమే.తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో దాదాపు 75కు పైగా చిత్రాల్లో నటించారు. 2023లో షారుఖ్ ఖాన్ సరసన 'జవాన్' సినిమాతో హిందీ చిత్రసీమలోకి అడుగుపెట్టారు. ప్రస్తుతం సౌత్ ఇండియాలో అత్యధిక పారితోషికం తీసుకునే నటీమణులలో ఒకరిగా మారింది. ఇప్పుడు ఆమె ఒక్కో సినిమాకు సుమారు రూ.10-15 కోట్లు తీసుకుంటున్నట్లు సమాచారం. స్టార్ హీరోలతో కలిసి నటించిన ఆమె.. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో రవితేజ, ప్రభాస్‌లతో తనకున్న అనుబంధం గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. వారిద్దరితో తన స్నేహం, పని అనుభవాలు, వ్యక్తిత్వ లక్షణాలను వివరిస్తూ, పరిశ్రమలో సహోద్యోగులతో తనకున్న ప్రత్యేక అనుబంధాన్ని వెల్లడించారు.రవితేజతో తన స్నేహం గురించి మాట్లాడుతూ, ఒకప్పుడు రవితేజ తనకు చాలా మంచి స్నేహితుడని, బెస్ట్ ఫ్రెండ్స్‌లో ఒకరని పేర్కొన్నారు. ప్రస్తుతం వ్యక్తిగత పనుల వల్ల తరచుగా కలవలేకపోతున్నా, వారిద్దరి మధ్య స్నేహబంధం ఇప్పటికీ అలాగే ఉందని తెలిపారు. రవితేజ తన వృత్తిపరమైన బాధ్యతలతో బిజీగా ఉండగా, తాము కూడా తమ పనుల్లో నిమగ్నమై ఉండటంతో వారు కలుసుకోవడం తగ్గిందని వివరించారు. ఈ దూరం వారి స్నేహాన్ని తగ్గించలేదని, కేవలం టచ్‌లో లేకపోవడం మాత్రమే అని స్పష్టం చేశారు. రవితేజ, తాము హిందీలో మాట్లాడుకునే విచిత్రమైన అలవాటును కూడా గుర్తుచేసుకున్నారు. రవితేజ బాలీవుడ్ సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్ పెద్ద అభిమాని కావడం వల్లే ఇది జరిగిందని, ఆయన హిందీ డైలాగులు అద్భుతంగా చెబుతారని, చాలా బాగా మాట్లాడుతారని ప్రశంసించారు. కలిసి పనిచేయడం మొదలుపెట్టినప్పటి నుంచి ఈ హిందీ సంభాషణ అలవాటు కొనసాగిందని, అది ఇప్పటికీ అలాగే ఉందని తెలిపారు. రవితేజతో చాలా సినిమాలలో కలిసి పనిచేసిన అనుభవం ఉందని కూడా పేర్కొన్నారుఅదేవిధంగా, ప్రభాస్‌తో తన అనుబంధం గురించి మాట్లాడుతూ, ప్రభాస్ చాలా స్వీట్ అని, ఆయన వ్యక్తిత్వం ఒక పిల్లాడిలా ఉంటుందని అన్నారు. ఆయనతో కలిసి పనిచేసిన రోజుల్లో, ప్రభాస్ పూర్తి అల్లరి పిల్లాడిలా సెట్‌లో అటూ ఇటూ గెంతుతూ, జోకులు వేస్తూ సరదాగా గడిపేవారని గుర్తుచేసుకున్నారు. ఆయన ఎప్పుడూ నవ్వుతూ, చలాకీగా ఉంటూ సెట్‌లో సరదా వాతావరణాన్ని సృష్టించేవారని వివరించారు. ఇప్పుడు ప్రభాస్ పాన్-ఇండియా స్టార్‌గా ఎదగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆయన అంత పెద్ద స్టార్‌గా మారడం తనకు చాలా ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు.



## పొరబాటున ముట్టుకున్నారో మటాషంతే!

మామిడి పండ్లు సాధారణంగా ఆరోగ్యానికి మేలు చేసేవే. అందుకే పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఎంతో ఇష్టంగా తింటుంటారు. అయితే కొంత మందికి మామిడి పండ్లు తినడం ప్రమాదకరమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నోటి అలెర్జీ సింట్రోమ్, మధుమేహం, జీర్ణ సమస్యలు వంటి పలు ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మామిడి పండ్లను వైద్యాల సలహా మేరకు మాత్రమే తీసుకోవాలి. ఎందుకంటే..

నోటి అలెర్జీ సింట్రోమ్

కొంతమందికి పుప్పొడి అలెర్జీ ఉంటుంది. అంటే మామిడి పండ్లు తిన్న తర్వాత వారి నోరు దురదగా అనిపించడం, బొబ్బలు, గొంతు నొప్పి, పెదవుల సమస్యలు వస్తాయి. పుప్పొడి అలెర్జీ ఉన్నవారు మామిడి పండు తినే ముందు నిపుణుడిని సంప్రదించాలి. ఒకవేళ పొరపాటున తింటే చర్మం దురద, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగే అవకాశం ఉంది. అందువల్ల ఈ సమస్య ఉన్నవారు మామిడి పండ్లకు, మామిడి చెట్లకు దూరంగా ఉండాలి.

మధుమేహం

మామిడి పండ్లలో సహజ చక్కెరలు, కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు మామిడి పండ్లు తింటే వారి రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరిగే అవకాశం ఉంది. అందువల్ల, వారు మామిడి పండ్లను తక్కువ పరిమాణంలో, సరైన సమయంలో తినడం ఉత్తమం. ఒకవేళ మీకు మామిడి పండ్లను ఎక్కువగా తినాలనిపిస్తే తప్పకుండా వైద్యుడి సలహా మేరకు మాత్రమే తీసుకోవాలి.జీర్ణ సమస్యలు

జీర్ణ సమస్యలు ఉన్నవారు మామిడి పండ్ల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇలాంటి సమస్యలతో బాధపడేవారు ఏమి తిన్నా వారికి గ్యాస్ట్రైటిస్ వస్తుంది. వారు ఇరిటబుల్ బవెల్ సింట్రోమ్‌తో బాధపడతారు. తీపి పదార్థాలు తినడం వల్ల కడుపులో అసౌకర్యం కలుగుతుంది. వారు కడుపు ఉబ్బరం, గ్యాస్, విరేచనాలతో కూడా బాధపడతారు. అందువల్ల ఈ సమస్యలు ఉన్నవారు మామిడి పండ్లకు దూరంగా ఉండటం మంచిది.

మెడిసిన్‌తో ప్రతిచర్యలు

మామిడి పండ్లలో ఫ్యూరనోకౌమరిన్స్ అనే పదార్థాలు ఉంటాయి. ఇది కాలేయ సమస్యలు ఉన్నవారికి లేదా ఇతర అనారోగ్య సమస్యలకు మందులు తీసుకుంటున్న వారికి



ఇబ్బంది కలిగించవచ్చు. మీరు ఏవైనా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు మందులు వాడుతున్నట్లయితే, మామిడి పండ్లు తినే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. ఎక్కువగా మామిడిపండ్లు తినడం వల్ల కడుపులో అసౌకర్యం కలగవచ్చు. గ్యాస్ కలిగించే ఆహార పదార్థాలతో పాటు మామిడిపండ్లు తినడం వల్ల తీవ్రమైన కడుపు సమస్యలు వస్తాయి. కాబట్టి, ఒకేసారి ఎక్కువగా మామిడిపండ్లు తినవద్దు. కానీ మీరు వాటి రసం తీసి తాగవచ్చు. చక్కెర లేకుండా కేవలం రసం తాగడం మంచిది కాదు. మీకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే మామిడిపండ్లు తినాలా వద్దా అనే దాని గురించి వైద్యుడి సలహా మేరకు మాత్రమే తీసుకోవాలి.

గమనిక: ఇక్కడ అందించిన సమాచారం, పరిష్కారాలు సాధారణ జ్ఞానంపై ఆధారపడి ఉన్నాయి. మేము వాటిని ఆమోదించడం లేదు. దయచేసి వాటిని అనుసరించే ముందు వైద్య నిపుణుడిని సంప్రదించండి.

## ఈ సమ్మర్‌లో కూల్‌గా ఉండాలంటే ఇవే బెస్ట్ డ్రింక్స్!



దేశంలో రోజుకు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతోంది. దీంతో పిల్లలు, పెద్దలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అయితే, ఎంత వేడి ఉన్నా, శరీర ఉష్ణాన్ని నియంత్రించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. ముఖ్యంగా వేసవి సెలవులలో పిల్లలు మధ్యాహ్న వేళల్లో విశ్రాంతి లేకుండా ఆటల్లో మునిగిపోతుంటారు కాబట్టి, వారిని సరైన విధంగా ప్రోత్సహించి కొంత విశ్రాంతి తీసుకునేలా చూడాలి. వేసవిలో అధిక స్వేదం కారణంగా శరీరంలోని నీటి శాతం వేగంగా తగ్గిపోతుంది. నీరు దాహం తీర్చడానికి అత్యవసరమైనదైనా, తీవ్రమైన ఎండల్లో శరీరాన్ని చల్లగా ఉంచేందుకు సహజమైన, ఆరోగ్యకరమైన పానీయాలు ఎంతో ఉపయుక్తం. వేడి గాలులు, ఉక్కపోత మధ్యాహ్నాలను తట్టుకోవడానికి ఇలాంటి పానీయాలు చల్లదనాన్ని, ఆహ్లాదాన్ని ఇస్తాయి.దక్షిణ భారతదేశంలో వేసవికాలంలో లభించే అనేక సహజ ఆహారాలు, పానీయాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. మన అమ్మమ్మలు, తల్లులు అనాదిగా ఉపయోగిస్తున్న ఈ సంప్రదాయ పానీయాలు శరీరాన్ని చల్లబరచడంలో సహాయపడతాయి. ఇంట్లో సులభంగా తయారు చేసుకునే కొన్ని పానీయాలు, అలాగే ప్రయాణంలో కూడా ఉపయోగపడే కొన్ని పానీయాలు గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

కొబ్బరి నీరు: తాజా కొబ్బరి నీరు వేసవికి అత్యుత్తమ సహజ పానీయం. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు శరీర ఉష్ణాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. సాదాగా లేదా కొద్దిగా పండ్ల రసాలతో కలిపి తీసుకుంటే మరింత ఆహ్లాదకరంగా ఉంటుంది.

చెరుకు రసం: శతాబ్దాలుగా సహజ ఆరోగ్య పానీయంగా చెరుకు రసం వినియోగంలో ఉంది. ఖనిజాలు, పోషకాలు సమృద్ధిగా ఉండే ఇది శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. నిమ్మరసం లేదా అల్లం కలిపితే రుచి మరింత మెరుగవుతుంది.

పుచ్చకాయ రసం: వేసవిలో అత్యంత ప్రజాదరణ పొందిన పండు పుచ్చకాయ. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేసి తక్షణ తేజస్సును ఇస్తుంది. దాహాన్ని తగ్గించడంలో ఇది చాలా ప్రభావవంతం.

నిమ్మరసం: చల్లని నీటిలో నిమ్మరసం, కొద్దిగా ఉప్పు, పంచదార కలిపి తీసుకుంటే ఇది ఉత్తమ వేసవి పానీయం అవుతుంది. ఇది శరీరాన్ని చల్లగా ఉంచడమే కాకుండా ఉత్సాహాన్ని కూడా పెంచుతుంది.

జల్జీరా: వేయించిన జీలకర్ర పొడి, నల్ల ఉప్పు కలిపి తయారు చేసే ఈ పానీయం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వేసవిలో అలసట తగ్గించడానికి ఇది మంచి ఎంపిక.

కాంజి: నల్ల క్యారెట్ లేదా బీట్‌రూట్‌తో తయారు చేసే ఈ సంప్రదాయ పానీయం ప్రోబయోటిక్ గుణాలతో ప్రసిద్ధి. ఇది జీర్ణ ఆరోగ్యానికి చాలా మంచిది.

జిగర్తాండ: కొన్ని ప్రాంతాల్లో ప్రసిద్ధమైన ఈ తీపి పానీయం పాలు, ఐస్‌క్రీమ్, ఫలూదాతో తయారవుతుంది. వేసవిలో తీపి కోరికను తీర్చే ప్రత్యేక పానీయం ఇది.

నన్నారి షర్బత్: నన్నారి వేర్లతో తయారయ్యే ఈ సిరప్ శరీరాన్ని చల్లబరచడంలో చాలా ప్రభావవంతం. ఐస్‌తో కలిపి తీసుకుంటే మరింత ఆహ్లాదకరంగా ఉంటుంది.

మజ్జిగ: పెరుగుతో తయారయ్యే మజ్జిగ జీర్ణక్రియకు అత్యంత మంచిది. జీలకర్ర, అల్లం లేదా మిరపకాయలతో కలిపి తీసుకుంటే రుచి, ఆరోగ్యం రెండూ లభిస్తాయి.

రాగి మజ్జిగ: రాగిపిండి కలిపిన మజ్జిగ పోషక విలువలు అధికంగా ఉండే ఆరోగ్యకరమైన పానీయం. ఇది వేసవిలో శక్తిని అందిస్తుంది.

లస్సీ: తీపి లేదా మామిడి రుచిలో లభించే లస్సీ వేసవిలో ఎంతో ఇష్టపడే పానీయం. ఇది శరీరాన్ని చల్లబరచడంలో సహాయపడుతుంది.

థిక్ షేక్: పూర్తిగా పాలు ఆధారంగా తయారయ్యే థిక్ షేక్ ఈ వేసవిలో శక్తినిచ్చే, రుచికరమైన పానీయం. స్నాక్స్‌తో కలిపి తీసుకుంటే మరింత తృప్తికరంగా ఉంటుంది. ఇలా వేసవిలో సహజమైన, సంప్రదాయ పానీయాలను ఉపయోగించడం ద్వారా శరీరాన్ని చల్లగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

## గుజరాత్ టైటాన్స్‌తో కీలక పోరుకు రెడీ..

: ప్లేఆఫ్ రేసును నిర్ణయించడంలో ఈ మ్యాచ్ అత్యంత కీలకం కానుంది. సీజన్ ప్రారంభంలో తడబడినప్పటికీ, వరుస విజయాలతో కోలుకున్న శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని గుజరాత్ టైటాన్స్ ప్రస్తుతం మెరుగైన స్థితిలో కనిపిస్తోంది. రాజస్థాన్ రాయల్స్‌పై 77 పరుగుల భారీ విజయం వారిని పాయింట్ల పట్టికలో మూడవ స్థానానికి చేర్చింది. ప్రస్తుతం టాప్-3 జట్లు చెరో 14 పాయింట్లతో సమానంగా ఉండటంతో, నెట్ రన్ రేట్ ప్లేఆఫ్ రేసులో నిర్ణయాత్మక అంశం కావచ్చు. అందుకే సన్‌రైజర్స్ తమ రన్ రేట్‌ను మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.పంజాబ్ కింగ్స్‌పై 235 పరుగుల భారీ స్కోరు సాధించి, 33 పరుగుల తేడాతో గెలిచిన హైదరాబాద్ సరైన సమయంలో ఫామ్‌లోకి వచ్చింది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్‌లతో కూడిన టాప్ ఆర్డర్ అత్యంత తుఫాన్ బ్యాటింగ్‌ను ప్రదర్శిస్తోంది. ఈ సీజన్‌లో ఇప్పటికే 8 సార్లు 200 పరుగుల మార్కును దాటిన, ప్రత్యర్థులకు వణుకు పుట్టిస్తోంది. కెప్టెన్ పాట్ కమిన్స్ రాకతో బౌలింగ్ విభాగం మరింత బలోపేతమైంది. ముఖ్యంగా శ్రీలంక పేసర్ ఇషాన్ మలింగ 16 వికెట్లతో టాప్-5 వికెట్ టేకర్లలో ఒకరిగా నిలిచి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు.

గుజరాత్ టైటాన్స్

గుజరాత్ జట్టు బలం వారి సమతుల్యత. శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ టాప్ ఆర్డర్‌లో స్థిరత్వాన్ని ఇస్తుండగా, జోస్ బట్లర్, వాషింగ్టన్ సుందర్ జట్టుకు లోతును జోడిస్తున్నారు. మహమ్మద్ సిరాజ్, కగిసో రబడాల వేగం.. రషీద్ ఖాన్ మాయాజాలంతో వారి బౌలింగ్ ఎటాక్ కూడా పటిష్టంగా ఉంది. ఆరంభంలో కంటే ప్రస్తుతం వారి బౌలర్లు క్రమశిక్షణతో కనిపిస్తున్నారు.

సవాళ్లు.. అతిగా దూకుడుగా ఆడే క్రమంలో త్వరగా వికెట్లు కోల్పోతే మిడిల్ ఆర్డర్ తడబడే అవకాశం ఉంది. ఫీల్డింగ్ కూడా మెరుగుపడాల్సి ఉంది.

టాప్ ఆర్డర్ విఫలమైనప్పుడు కేవలం ఫినిషర్లపైనే ఆధారపడటం వారి బలహీనతగా



మారింది. గతంలో భారీ ఓటములకు ఇదే కారణమైంది. మంగళవారం జరగబోయే ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ప్లేఆఫ్స్‌కు తమ మార్గాన్ని సుగమం చేసుకుంటుంది.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.

క్రిష్ణా

APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 167 మంగళవారం 12- 05 - 2026 పేజిలు : 4 వెల. 2

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జ్‌లు
- నియోజక వర్గ ఇన్‌చార్జ్‌లు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



## సోమనాథ్ స్ఫూర్తితో కైలాసగిరి అభివృద్ధి: పి.వి.ఎన్.మాధవ్

క్రైం కౌంటర్ న్యూస్ మే 11: విశాఖలోని కైలాసగిరిపై త్రిశూలాన్ని ఏర్పాటు చేయడం ఒక శుభ పరిణామమని అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ అన్నారు. నగరంలోని కైలాసగిరి వేదికగా జరిగిన 'స్వాభిమాన్ పర్వ' కార్యక్రమం ఆధ్యాత్మికత, జాతీయ భద్రత అంశాల కలయికగా సాగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు పి.వి.ఎన్ మాధవ్, ఇతర ముఖ్య నేతలు పాల్గొని, దేశం ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిణామాలు, సాంస్కృతిక పునరుజ్జీవనంపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా పి.వి.ఎన్ మాధవ్ మాట్లాడుతూ.. 'సింహాచలం క్షేత్రంలో భాగమైన కైలాసగిరిని ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దే క్రమంలో చేపట్టిన త్రిశూల్ ప్రాజెక్ట్ అభినందనీయం. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఈ స్వాభిమాన్ జాగరణ కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా, దేశ రక్షణ అంశాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్తోంది. గత పన్నెండేళ్ల కాలంలో పఠాన్‌కోట్ మినహా దేశంలో పెద్దగా ఉగ్రవాద ఘటనలు చోటుచేసుకోకపోవడం.. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నాయకత్వంలో అంతర్గత భద్రత ఎంత పటిష్టంగా ఉందో నిరూపిస్తోంది. ముఖ్యంగా 'ఆపరేషన్ కగార్' ద్వారా దేశవ్యాప్తంగా తీవ్రవాద ఏరివేత ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. ఎన్డీయే హయాంలో దేశ సరిహద్దులు మరింత సురక్షితంగా మారాయి' అని అన్నారు.

## కర్నూలు నగర అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం మరో కీలక ప్రాజెక్టుకు శ్రీకారం

క్రైం కౌంటర్ న్యూస్ మే 11: కర్నూలు నగర అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం మరో కీలక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. నగరంలోని సి.క్యాంపు రైతు బజార్ విస్తరణ పనులకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ భూమిపూజ చేశారు. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్నూలు పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీని నెరవేరుస్తూ.. సుమారు 6 కోట్ల రూపాయల వ్యయంతో ఈ విస్తరణ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ..'రైతులకు, వినియోగదారులకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. సి.క్యాంపు రైతు బజార్‌లో ప్రస్తుతం ఉన్న రద్దీని దృష్టిలో ఉంచుకుని, అత్యాధునిక సౌకర్యాలతో దీనిని విస్తరిస్తున్నాం. ఈ పనులను వచ్చే తొమ్మిది నెలల కాలపరిమితిలోగా పూర్తి చేస్తాం. ఇందుకోసం అధికారులకు దిశానిర్దేశం చేశాం. రైతు బజార్ విస్తరణ పూర్తయిన వెంటనే, సామాన్యుల సౌకర్యార్థం అక్కడ అన్నా క్యాంటిన్‌ను కూడా ఏర్పాటు చేస్తాం. బి.క్యాంపు ప్రాంతంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుతో పాటూ నూతన కలెక్టర్ కార్యాలయ నిర్మాణాన్ని కూడా ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్నాం. అభివృద్ధి, సంక్షేమం అనే రెండు నినాదాలతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ప్రజలకు మాట ఇచ్చాం.. నిలుపుకొంటున్నాం.' అని అన్నారు.

# ఎన్నారైలకు మంత్రి లోకేశ్ పిలుపు

క్రైం కౌంటర్ న్యూస్ మే 11: రాష్ట్రానికి మీరంతా బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని సింగపూర్‌లోని తెలుగు ఎన్నారైలకు ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం ఆయన సింగపూర్ చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎయిర్ పోర్ట్‌లో లోకేశ్‌కు తెలుగు ఎన్నారైలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారితో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ సారథ్యంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వారికి వివరించారు. మీరు పని చేస్తున్న సంస్థల్లో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధితోపాటు వస్తున్న పెట్టుబడుల కోసం మాట్లాడాల్సి ఉందన్నారు.కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, సంస్థలు తదితర అంశాలను మంత్రి లోకేశ్ ప్రస్తావించారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏపీలో ఏర్పాటు కావడంపై ఈ సందర్భంగా సింగపూర్‌లోని ఎన్నారైలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా మంత్రి లోకేశ్.. పలువురు పారిశ్రామికవేత్తలు, గ్లోబల్ కంపెనీల సీఈఓలతో సమావేశం కానున్నారు.

ఆదివారం రాత్రి గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి సింగపూర్‌కు మంత్రి లోకేశ్ బయలుదేరి వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ సింగపూర్ పర్యటన ముగించుకుని.. సోమవారం రాత్రికి ఆయన ఢిల్లీకి చేరుకుంటారని సమాచారం. మంగళవారం అస్సాం ముఖ్యమంత్రిగా హిమంత్ బిశ్వకర్మ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.



ఈ కార్యక్రమానికి మంత్రి లోకేశ్ హాజరుకానున్నారని తెలుస్తుంది. మరోసారి అస్సాం సీఎంగా హిమంత్ బిశ్వకర్మ బాధ్యతలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో తన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకావాలని మంత్రి లోకేశ్‌ను హిమంత్ బిశ్వ కర్మ ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి హాజరై.. ఆ తర్వాత రాజధాని అమరావతికి మంత్రి లోకేశ్ చేరుకుంటారు.

# నగరంలోని పలు సెంటర్‌లలో అసాంఘిక కార్యకలాపాలు




క్రైం కౌంటర్ న్యూస్ మే 11: కాస్మోపాలిటన్ సిటీగా రూపాంతరం చెందుతున్న విశాఖలో మసాజ్ సెంటర్లు (స్పా), వెల్‌నెస్ సెంటర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. అందులో కొన్ని చీకటి కార్యకలాపాలకు కేంద్రంగా మారాయి. ఇటీవల వీఐపీ రోడ్డులోని ఆర్కిడ్ వెల్‌నెస్ సెంటర్‌పై టాస్క్‌ఫోర్స్, త్రీటౌన్ పోలీసులు దాడి చేసి వ్యభిచారం నిర్వహిస్తున్నట్టు తేలడంతో ఇద్దరు మేనేజర్లను అరెస్టు చేశారు. ద్వారకా నగర్‌లోని బెల్ల థాయ్ స్పా, ఫుట్ రిలీఫ్ సెంటర్‌లో వ్యభిచారం జరుగుతున్నట్టు శనివారం పోలీసులు జరిపిన దాడుల్లో బయటపడింది. నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో 300కిపైగా మసాజ్ సెంటర్‌లు ఉన్నాయి. శారీరకంగా అలసటకు గురైనవారు, నరాలు, కండరాల సమస్యలతో బాధపడేవారు, సౌందర్యం పెంచుకోవాలనుకునే వారికి అవసరమైన సేవలందించేందుకు బ్యూటీపార్లర్‌లు, స్పా, మసాజ్ సెంటర్‌లు, రిలాక్స్ సెంటర్లు, వెల్‌నెస్ సెంటర్స్, హెల్త్‌క్లబ్‌లు ఏర్పాటుచేసుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇస్తోంది. 'బ్యూటీషియన్ అండ్ కాస్మెటిక్' యాక్ట్ ప్రకారం ఇలాంటి వాటిలో క్రాస్ జెండర్ (మగవారికి ఆడవాళ్లు, ఆడవారికి మగవారు) మసాజ్ చేయడం, వ్యభిచారం వంటి వాటిని అనుమతించరు. మసాజ్ సెంటర్/స్పాలో పురుషులకు, మహిళలకు వేర్వేరు సెక్షన్లు ఏర్పాటుచేయాలని చట్టంలో పేర్కొన్నారు. కస్టమర్లుగా వచ్చే పురుషులు, మహిళలకు వేర్వేరుగా టాయ్‌లెట్లు, బాత్‌రూమ్‌లు ఉండాలి. స్పా/మసాజ్ సెంటర్లలో ఒక గది నుంచి మరొక గదిలోకి వెళ్లడానికి వీల్లేకుండా రహస్య మార్గాలు ఉండకూడదు. పది మంది కంటే ఎక్కువమంది ఉద్యోగులు ఉన్నట్టయితే వారందరికీ గుర్తింపుకార్డులు ఇవ్వడం, మహిళా సిబ్బంది భద్రత కోసం ప్రత్యేక పర్యవేక్షణ విభాగం వంటివి అందుబాటులో ఉంచాలి. మసాజ్ సెంటర్/స్పాలో ఫిజియో థెరపిస్ట్ లేదా ఆక్యుప్రెజర్ లేదా అక్యుపేషనల్ థెరపీలో డిగ్రీ, డిప్లొమో లేదంటే సర్టిఫికెట్ కోర్సు చేసిన వాళ్లను మాత్రమే నియమించుకోవాలి. ఉదయం తొమ్మిది రాత్రి తొమ్మిది గంటల వరకూ మాత్రమే తెరిచి ఉంచాలి. అలాగే సెంటర్‌కు వచ్చే వినియోగదారులకు అందించే సేవలను వీడియో రికార్డు చేసేలా అన్నిచోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటుచేయడంతోపాటు కనీసం మూడు నెలలు ఫుటేజీ స్టోరేజీ ఉండేలా హార్డ్ డిస్క్‌ను ఏర్పాటుచేసుకోవాలి. కానీ నగరంలోని మసాజ్‌సెంటర్/స్పాలను పరిశీలిస్తే కొన్నింటిని మినహాయిస్తే అత్యధిక సెంటర్లు ఈ నిబంధనలు పాటించవు.

### మసాజ్ ముసుగులో వ్యభిచారం

నగరంలోని అత్యధిక సెంటర్‌లలో క్రాస్ జెండర్ మసాజ్‌లు, వ్యభిచారం వంటివి విచ్చలవిడిగా జరిగిపోతున్నాయి. థాయ్‌లాండ్, కేరళ, గోవా వంటి ప్రాంతాల నుంచి యువతులను నగరానికి రప్పించి వారితో వ్యభిచారం చేయిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై సీపీ శంఖబ్రతబాగ్చికి సమాచారం అందడంతో కొంతకాలం కిందటి వరకు వారంలో ఏదో ఒకరోజు ఆకస్మిక తనిఖీలు నిర్వహించేవారు. ఒక స్టేషన్ పరిధిలో వేరొక స్టేషన్ అధికారులకు తనిఖీ బాధ్యతలు అప్పగించేవారు. కంచరపాలెం స్టేషన్ పరిధిలో ఒక స్పా సెంటర్‌లో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసేందుకు వెళితే అక్కడ ఒక ఎస్ఐ పట్టుబడడం అప్పట్లో పెద్దఎత్తున చర్చకు దారితీసింది. ఈ ఉదంతం స్పా సెంటర్ల నిర్వాహకులతో పోలీసులకు సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలకు బలాన్ని చేకూర్చినట్టయింది. ఇటీవల కాలంలో స్పా సెంటర్లపై దాడులు తగ్గడంతో నిర్వాహకులు మళ్లీ చీకటి కార్యకలాపాలను ముమ్మరం చేశారు. స్పాసెంటర్లలో జరిగే అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసే దిశగా పోలీస్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు

# శిథిలావస్థలో ఆనకట్టలు, చెరువుల మదుములు



క్రైం కౌంటర్ న్యూస్ మే 11: మండలంలో వివిధ రకాల సాగునీటి వనరులు ఏళ్ల తరబడి నిర్వహణ, అభివృద్ధి పనులకు నోచుకోకపోవడంతో ఆయకట్టుకు సరిగా నీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారు. చెరువులు, వివిధ ఆనకట్టలకు పనుల కోసం ఎనిమిది కోట్ల రూపాయలు అవసరమని అధికారులు ప్రతిపాదనలు పంపగా ప్రభుత్వం 'జలధార– జలహారతి' కార్యక్రమం కింద రూ.44 లక్షలు మాత్రమే మంజూరు చేసింది. ఇవి కూడా గొలుసు కట్టుచెరువులకు సంబంధించి కాలువల్లో పూడికతీత, తుప్పల తొలగింపు పనులు చేయడానికి కేటాయించింది. మండలంలో 119 సాగునీటి చెరువులు, 13 ఆనకట్టలు వున్నాయి. గతంలో 2016–17లో టీడీపీ హయాంలో నీరు–చెట్టు కార్యక్రమం కింద చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టారు. మదుములకు గేట్లు ఏర్పాటు చేశారు. తరువాత వైసీపీ ఐదేళ్ల పాలనలో వీటి నిర్వహణ.. అంటే పూడికతీత, తుప్పలు తొలగింపు, మదుములు, గేట్లకు మరమ్మతు పనులు ఒక్క ఏడాది కూడా చేపట్టలేదు. దీంతో సాగునీటి వనరుల పరిస్థితి అధ్వానంగా తయారైంది. మదుముల గేట్లు పాడైపోవడంతో నీరు వృథాగా పోయి, పంట చివర దశలో నీటి కొరత ఏర్పడుతున్నది. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత జిల్లాలోని పలు మండలాల్లో సాగునీటి వనరుల నిర్వహణ, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసింది. ఉపాధి హామీ పథకం కింద పూడికతీత, తుప్పల తొలగింపు పనులు జరుగుతున్నాయి. కానీ గొలుగొండ మండలానికి నిధులు కేటాయించలేదు. మండలంలో వివిధ రకాల సాగునీటి వనరుల నిర్వహణ, మరమ్మతులు, అభివృద్ధి పనుల కోసం రూ.8 కోట్లు అవసరమని జలవనరుల శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపారు. అయితే 'జలధార– జలహారతి' కార్యక్రమం కింద గొలుసు కట్టుచెరువులకు సంబంధించి కాలువల్లో పూడికతీత, తుప్పల తొలగింపు పనులు చేయడానికి రూ.44 లక్షలు మాత్రమే మంజూరు చేసింది. ఇ

### నీరు నిలవని ధారగెడ్డ ఆనకట్ట

మండలంలోని పాతమల్లంపేటలో ధారగెడ్డ ఆనకట్ట, దానికి అనుసంధానంగా వున్న చెరువుల కింద సుమారు మూడు వేల ఎకరాల ఆయకట్టు వుంది. ఆనకట్ట దెబ్బతినడం, గేట్లు పాడైపోవడం, చెరువుల మదుములు మరమ్మతుకు గురవడంతో ఎగువ నుంచి వచ్చే వర్షం నీరు వచ్చింది వచ్చినట్టు దిగువకు వృథాగా పోతున్నది. దీనివల్ల వరి పంట పొట్ట దశలో నీరు అందుబాటులో లేక దిగుబడులు తగ్గిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. దీనిపై జలవనరుల శాఖ ఏఈ రవికిరణ్‌ను వివరణ కోరగా.. ధారగెడ్డ ఆనకట్టకు నిధులు మంజూరు కాలేదని, గొలుసుకట్టు చెరువులకు మాత్రమే రూ.44 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు.



# విద్యకున్న ప్రాధాన్యం సీఎంకు తెలుసు: గద్దె అనురాధ



క్రైం కౌంటర్ న్యూస్ మే 11: పదో తరగతిలో ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో తొలి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, అనురాధ దంపతులు సత్కరించారు. నలభై మంది విద్యార్థులను సత్కరించి, ఒక్కొక్కరికి 5 వేల రూపాయల నగదు చొప్పున రెండు లక్షల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర భవిష్యత్తు, సంపద యువతే అని కూటమి ప్రభుత్వం బలంగా నమ్ముతోందన్నారు. మంత్రి లోకేశ్ తన విద్య అనుభవాన్ని ఉపయోగించి 100 రోజుల కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ మార్కులతో విజయం సాధించారని కొనియాడారు.

రౌడీయిజం, మాఫియా, హింస ఉన్న ప్రాంతాలు, దేశాలు సర్వనాశనం అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. రప్పా రప్పా అంటూ యువత జీవితాలని నాశనం చేసే పార్టీకి శాశ్వతంగా చరమగీతం పాడాలన్నారు. అటువంటి వాతావరణానికి దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత ఐదేళ్లలో జరిగిన నష్టాన్ని గమనించిన ప్రజలు, తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని కోరుకుంటూ కూటమి అభ్యర్థులకు భారీ మెజారిటీని అందించారన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలన్నది సీఎం చంద్రబాబు సంకల్పమని స్పష్టం చేశారు. రాజధాని అమరావతి నిర్మాణం అనేది కేవలం వ్యక్తి కోసం కాదని.. అది రాబోయే తరాల పిల్లల భవిష్యత్తు కోసమని అందరూ గుర్తుంచుకోవాలని తెలిపారు.

యువతకు ఉజ్వల భవిష్యత్తును అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గద్దె రామ్మోహన్ స్పష్టం చేశారు. అమరావతి నగరం ఆంధ్ర రాష్ట్రం మొత్తానికి ఉపాధి కల్పించే నగరంగా మారబోతోందన్నారు. కూటమి ప్రభుత్వం తన అజెండాలో భాగంగా 20 లక్షల ఉద్యోగాల కల్పనను లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఇప్పటికే అనేకమందికి ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. రాజకీయ సిఫార్సులు, లంచాలకు తావులేకుండా, ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ ఆధారంగానే టీచర్లను ఎంపిక చేస్తున్నారని తెలిపారు. బదిలీల విషయంలో కూడా ఇదే విధమైన పారదర్శక విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువును ఎక్కడా ఆపవద్దని... ఫీజుల బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ వెల్లడించారు.

విద్యకున్న ప్రాధాన్యం సీఎంకు తెలుసు: గద్దె అనురాధ

మరి కొంతమందికి స్ఫూర్తిని కలిగిస్తూ దాదాపుగా 40 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సత్కారం చేశారని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఫస్ట్, సెకండ్, థర్డ్ వచ్చిన ప్రతి ఒక్కరితో పాటు, ఉపాధ్యాయులను సన్మానించారన్నారు. విద్యకు ఉన్న ప్రాధాన్యం సీఎంకు తెలుసు కాబట్టే డీఎస్సీలో మొట్టమొదటగా 16 వేల మంది టీచర్లను అపాయింట్ చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి సంతకం డీఎస్సీ మీదనే చేశారన్నారు. విద్యలో ఎన్నో సంస్కరణలను మంత్రి లోకేశ్ తీసుకొచ్చారన్నారు. 100 రోజుల ప్రణాళికను ఏర్పాటు చేసి ఉపాధ్యాయులందరినీ ఆ ప్లాన్‌లోకి తీసుకువెళ్లి మంచి ఉత్తీర్ణత సాధించారని కొనియాడారు.

నేడు ప్రభుత్వ బడుల నుంచి వచ్చిన పిల్లలను పేపర్‌లో చూడటం పట్ల రాష్ట్ర ప్రజలందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని అనురాధ అన్నారు. మరికొంత మంది విద్యార్థులకు, ఎంతో మంది తల్లిదండ్రులకు స్ఫూర్తిని కలిగించే కార్యక్రమం ఇది అని చెప్పుకొచ్చారు. సమిష్టి కృషి, చంద్రబాబు ముందడుగు, లోకేశ్ సంస్కరణలు, ఉపాధ్యాయులు దాన్ని అనుసరించడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. సాధించిన విజయాలతో సంతృప్తిపడక ముందుకు వెళ్లాలని 'శ్రీ శ్రీ' చెప్పినట్లు ఈ బిడ్డలంతా రేపు ఇంటర్మీడియట్‌లో కూడా రాణించాలని గద్దె అనురాధ ఆకాంక్షించారు.

## చాలాచోట్ల పనులు నిలిపివేసిన కాంట్రాక్టర్లు


క్రైం కౌంటర్ న్యూస్ మే 11: పేదల కోసం నగర శివారు ప్రాంతాల్లో అభివృద్ధి చేసిన లేఅవుట్‌లలో ఆప్షన్-3 కింద చేపట్టిన ఇళ్ల నిర్మాణానికి బ్రేక్ పడింది. బిల్లులకు గ్యారంటీ లేదనే వదంతులు రావడంతో చాలా కాలనీల్లో కాంట్రాక్టర్లు పనులు నిలిపివేశారు. హౌసింగ్ అధికారులు కూడా పట్టించుకోవడం మానేశారు. ఈ నేపథ్యంలో ఇళ్లు పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

విశాఖ శివారు ప్రాంతాల్లో 73 లేఅవుట్‌లలో 1.1 లక్షల మందికి సెంటు భూమిలో ఇళ్ల నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో అనుమతులు ఇచ్చారు. పలు కారణాలతో 85 వేల ఇళ్ల పనులు మాత్రమే ప్రారంభమయ్యాయి. ఇంటి నిర్మాణానికి పీఎంఏవై పథకం కింద మంజూరైన రూ.1.5 లక్షలకు అదనంగా రాష్ట్రం రూ.30 వేలు మంజూరుచేసింది. ఈ పథకంలో మూడు ఆప్షన్లు ఉన్నాయి. ఆప్షన్-1లో లబ్ధిదారుడు స్వయంగా ఇల్లు నిర్మించుకోవడం. ఆప్షన్-2 కింద ప్రభుత్వం మెటీరియల్ ఇస్తే లబ్ధిదారుడు ఇల్లు పూర్తిచేసుకోవడం. ఆప్షన్-3 కింద ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వడం. ఆప్షన్-3 ఎంచుకున్న లబ్ధిదారులకు సంబంధించిన ఇళ్ల నిర్మాణాన్ని వైసీపీ ప్రభుత్వం అనధికారికంగా కాంట్రాక్టర్లను అప్పగించింది. బిల్లుల్లో ఇబ్బంది లేకుండా లబ్ధిదారుడు-బ్యాంకు-కాంట్రాక్టర్ మధ్య త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. దీని ప్రకారం లబ్ధిదారుడి ఖాతాకు వచ్చే నగదును బ్యాంకు అధికారులు సంబంధిత కాంట్రాక్టర్ ఖాతాకు జమ చేయాలి. అయితే మొదటి నుంచి అనుకున్న మేర పనులు జరగలేదు సరికదా కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కై మెటీరియల్ విక్రయించేసి కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పలుమార్లు పథకం పురోగతిపై సమీక్షించినా క్షేత్రస్థాయిలో హౌసింగ్ అధికారులు, కాంట్రాక్టర్ల వైఫల్యంతో ఇళ్ల నిర్మాణంలో అనుకున్న ప్రగతి కనిపించలేదు. దీంతో గత ఏడాది ఆరు నెలలపాటు బిల్లులు నిలిపివేశారు. చివరకు సమస్య ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో ఈ ఏడాది జనవరిలో బిల్లులు మంజూరుచేసింది. ఆ తరువాత లేఅవుట్‌లలో పనులు అనుకున్నమేర సాగలేదు.

ఇదిలావుండగా పీఎంఏవై పథకం గత ఏడాది డిసెంబరు 31తో ముగిసింది. రాష్ట్ర ప్రభుత్వ జోక్యంతో ఈ ఏడాది మార్చి 31 వరకు పొడిగించారు. ఆ తరువాత చేపట్టిన పనులకు బిల్లుల మంజూరులో గ్యారంటీ ఇవ్వలేమని ఉన్నతాధికారులు చెప్పడంతో కాంట్రాక్టర్లు ఆలోచనలో పడ్డారు. ప్రభుత్వంలో పలుకుబడి ఉన్న వారు తప్ప మిగిలిన వారంతా పనులు నిలిపివేశారు. గత నెలాఖరు నాటికి మొత్తం లేఅవుట్‌లలో 85 వేల ఇళ్లలో సుమారు 40 వేల పూర్తిచేయగా, మిగిలిన ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి. వీటిలో చాలావరకు పునాదుల్లో ఉండిపోయారు. పీఎంఏవై కింద ఇచ్చిన నిధులలో ఇంకా మిగిలిన రూ.170 కోట్లను వెంటనే వెనక్కి పంపాలని కేంద్రం ఒత్తిడి తీసుకువస్తోంది. ఈ విషయం అధికారుల ద్వారా తెలుసుకున్న కాంట్రాక్టర్లు పనులు కొనసాగించడానికి వెనుకంజ వేశారు. ఆ రూ.170 కోట్లు వెనక్కి ఇస్తే బిల్లులు వచ్చే అవకాశం లేదని పనులు నిలిపివేశారు. కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు ప్రారంభింపజేసేందుకు హౌసింగ్ ఉన్నతా?ధికారులు చొరవ తీసుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో కొందరు లబ్ధిదారులు మధ్యలో నిలిచిన తమ ఇల్లు చూసి ఆందోళన చెందుతున్నారు. పాలకులు జోక్యంచేసుకుని ఆప్షన్-3 కింద చేపట్టిన ఇళ్లను పూర్తి చేయించాలని డిమాండ్ చేస్తున్నారు.



## టెండర్లు పిలిచేందుకు టీటీడీ సన్నద్ధం



క్రైం కౌంటర్ న్యూస్ మే 11: అగరుబత్తీల తయారీకి టెండర్లు పిలిచి కొత్త వారికి అవకాశం ఇవ్వాలని టీటీడీ నిర్ణయించింది. ప్రస్తుతం ఉత్పత్తి చేస్తున్న బెంగళూరుకు చెందిన దర్శన్ ఇంటర్నేషనల్ సంస్థ పలు అవకతవకలకు పాల్పడినట్టు టీటీడీ అధికారులు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ సంస్థకు ఇచ్చిన ఆరు నెలల గడువు ముగిసే నాటికి టెండరు ప్రక్రియను పూర్తి చేసేందుకు సిద్ధమవుతున్నారు. టీటీడీ ఆలయాల నుంచి సేకరించిన పూల ద్వారా 2021 నుంచి టీటీడీ అగరుబత్తీలను తయారు చేస్తోంది. ప్లాంటు, యంత్రాల ఏర్పాటుతో పాటు అగరుబత్తీల ఉత్పత్తికి దర్శన్ ఇంటర్నేషనల్ సంస్థ టీటీడీతో ఒప్పందం చేసుకుంది. గడువు పూర్తయిన తర్వాత ప్లాంటు, యంత్రాలు టీటీడీకి అప్పగించేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. గత నెల 5వ తేదీతో గడువు పూర్తయ్యాక మరో ఐదేళ్లు పొడిగించాలని ఆ సంస్థ టీటీడీని కోరింది. దీంతోపాటు ప్లాంటు విస్తరణ, ఉత్పత్తి పెంచడం, కొత్త బ్రాండ్లను తీసుకురావడం వంటి ప్రతిపాదనలను సంస్థ ప్రతినిధులు టీటీడీ ముందుంచారు. ఈ ప్రతిపాదనలను పరిశీలించేందుకు అటవీ శాఖ డీఎ?ఫవో, అదనపు ఎఫ్ఏ అండ్ సీఏవో, డిప్యూటీ ఈవో, ఎస్వీ గోశాల డైరెక్టర్‌లతో టీటీడీ ఒక కమిటీ వేసింది. ఒప్పందం పొడిగింపు, కొత్తగా టెండర్లు పిలవడం వల్ల ఎటువంటి పరిణామాలు ఏర్పడతాయి అనే అంశాలను పరిశీలించిన కమిటీ సభ్యులు టీటీడీ ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు. నివేదిక ఆధారంగా టెండర్లు పిలిచి కొత్త సంస్థకు అప్పగించేందుకే టీటీడీ సిద్ధమైంది. కాగా.. దేశంలోని పలు ప్రముఖ సంస్థలు శ్రీవారిపై ఉన్న భక్తితో అగరుబత్తీలను తయారు చేసేందుకు ముందుకు వచ్చాయి. టీటీడీ మాత్రం టెండరు ప్రక్రియ ద్వారానే సంస్థను ఎంపిక చేయాలని నిర్ణయించింది.

## ఆంధ్రప్రదేశ్ హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్స్



క్రైం కౌంటర్ న్యూస్ మే 11: ఆంధ్రప్రదేశ్ హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్(అప్నా) రాష్ట్ర నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నికైంది. అధ్యక్షుడిగా డాక్టర్ టీవీ రమణమూర్తి, అధ్యక్షురాలిగా డాక్టర్ పద్మావతి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా డాక్టర్ కిరణ్‌కుమార్(జోన్-1), ఎం.వీరయ్య చౌదరి(జోన్-2), లింగా అభిషేక్(జోన్-3), ప్రధాన కార్యదర్శిగా పి.ఆదినారాయణ, ఆర్థిక కార్యదర్శిగా బి.హనుమయ్య , సంయుక్త కార్యదర్శిగా ఎస్.దినేష్ రెడ్డి, ప్రాంతీయ సంయుక్త కార్యదర్శిగా బి.శిరీషారాణి(జోన్ - 1), ఎ.ప్రశాంతి (జోన్ - 2), బీజీ రాహుల్(జోన్- 3) ఎన్నికయ్యారు.



## టీజీ భరత్ సమక్షంలో ఒకేరోజు నలుగురికి నిర్వహణ

క్రైం కౌంటర్ న్యూస్ మే 11: తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కృషి, కష్టం ఫలితంగానే తాను ఈ రోజు మంత్రి హోదాలో ఉన్నానని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. అందుకే వారికోసం ఈ నెల 1 నుంచి 'టీడీపీ కార్యకర్తల సామూహిక జన్మదిన వేడుకలు' అనే వినూత్న కార్యక్రమానికి మంత్రి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా.. బూత్ ఇన్‌చార్జిల పుట్టిన రోజు వివరాలు ముందే తెలుసుకొని, ఆ రోజు ఎంతమంది ఉంటే వారందరికీ సామూహికంగా జన్మదిన వేడుకలు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో కర్నూలు నియోజకవర్గం పరిధిలో మే 10న టీడీపీ 56, 89, 122, 129 బూత్ ఇన్‌చార్జిలు రాము, జ్యోతి, శ్యామ్, షేక్ షోహరాబ్ పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం నగరంలోని 'మౌర్యఇన్'లో వారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి కుటుంబ సభ్యులందరికీ విందు ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు మంత్రి టీజీ భరత్ హాజరయ్యారు. కార్యకర్తలకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టీడీపీకి కార్యకర్తలే జీవనాడులని, వైసీపీ హయాంలో ఆ పార్టీ దౌర్జన్యాలు, అక్రమ కేసులకు భయపడకుండా వారు సమష్టిగా నిలబడడం వల్లే మళ్లీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిందని పేర్కొన్నారు.

## నేడు సింగపూర్‌లో లోకేశ్ వరుస భేటీలు



క్రైం కౌంటర్ న్యూస్ మే 11: సింగపూర్ వెళ్తున్న రాష్ట్ర ఐటీ, ఎలక్ష?ట్రనిక్స్, మానవనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ సోమవారం వరుస సమావేశాల్లో పాల్గొననున్నారు. ఉదయం పది గంటల నుంచి 11.30 గంటల దాకా ఎంటీఐ కార్యాలయంలో జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.30 గంటల నుంచి 2.30 గంటల దాకా సన్‌సిటీలో కమోడిటీస్ ఇంటెలిజెన్స్ సెంటర్ (సీఐసీ) సీఈవో, సీఎఫ్ సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం రెండు నుంచి మూడు గంటల వరకూ సన్ టెక్ సిటీ డీపీ ఆర్కిటెక్ట్స్ సమావేశంలో పాల్గొంటారు. సింగపూర్ పర్యటనలో భాగంగా ఈ సమావేశాల్లో వెలిబుచ్చిన ఆలోచనా విధానాలను రాష్ట్రంలో అమలు చేయడంపై లోకేశ్ దృష్టి సారిస్తారు. సింగపూర్‌లో ఇటీవల మంత్రుల బృందం చేసిన అధ్యయనాంశాలను రాష్ట్రంలో అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించిన విషయం తెలిసిందే. ప్రధానంగా అమరావతిలోని మౌలిక సదుపాయల కల్పనతో పాటు.. నగరాభివృద్ధి కోసం సింగపూర్ టెక్నాలజీని వినియోగించాలని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. సోమవారం నాటి సింగపూర్ పర్యటనలో తెలుసుకున్న అంశాలను రాష్ట్రంలో అమలు చేయడంపై మంత్రి లోకేశ్ ఫోకస్ పెడతారని అధికాకవర్గాలు వెల్లడించాయ.

## కుప్పానికి జాతీయ గుర్తింపు

క్రైం కౌంటర్ న్యూస్ మే 11: కుప్పంలో చేపడుతున్న ప్రభుత్వ కార్యక్రమాలకు జాతీయస్థాయిలో గుర్తింపు రావడంపై సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ -2025 కింద దేశంలో కుప్పం మూడో స్థానాన్ని సాధించి రూ.1.50 కోట్లు నగదు బహుమతి గెలుచుకోవడం ఎంతో ఆనందాన్నిచ్చిందని ఆదివారం 'ఎక్స్'లో తెలిపారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి నియోజకవర్గాన్ని దేశానికే రోల్ మోడల్‌గా నిలుపుదామని పిలుపిచ్చారు.



# ప్రభుత్వ బడుల అభివృద్ధికి 'బడికోసం'



**క్రైం కౌంటర్ న్యూస్ మే 11:** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు, దాతలు సులభంగా భాగస్వామ్యమయ్యేలా పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. బడుల్లో అవసరాల కోసం విరాళాలు ఇచ్చే ప్రక్రియను సులభతరం చేసేందుకు వెబ్ పోర్టల్, మొబైల్ యాప్ తీసుకురావాలని నిర్ణయించిన ప్రభుత్వం ఈ కార్యక్రమానికి 'బడికోసం' అనే పేరు పెట్టాలని ప్రాథమికంగా నిర్ణయించింది. ఇంగ్లీష్ లో నూ అందరికీ చేరువయ్యేలా 'కనెక్ట్ స్కూల్' అనే పేరును నిర్ణయించింది. ఇప్పటివరకూ బడుల్లో విరాళాలు ఇచ్చేందుకు ఆన్‌లైన్ విధానం లేదు. ఇకనుంచి దాతలుగానీ, పూర్వ విద్యార్థులుగానీ నేరుగా పోర్టల్ లేదా యాప్ ద్వారా విరాళాలు పంపే అవకాశం రానుంది. ముఖ్యంగా విదేశాల్లో, సుదూర ప్రాంతాల్లో ఉన్నవారు విరాళాలు ఇవ్వడం అత్యంత సులభం కానుంది.

వస్తువుల సంఖ్య కుదింపు

వాస్తవానికి నెల రోజుల కిందటే ఈ పోర్టల్, యాప్‌ను అందుబాటులోకి తీసుకురావాలని పాఠశాల విద్యాశాఖ భావించింది. అయితే, పైస్థాయి నుంచి మరిన్ని మార్పులకు సూచనలు చేయడంతో కొంత ఆలస్యమైంది. తొలుత ప్రణాళిక ప్రకారం పాఠశాలల్లో అవసరమయ్యే వస్తువులు 82 రకాలుంటాయని అంచనా వేశారు. ఆ తర్వాత వాటిని కుదించి ప్రస్తుతం ఆ సంఖ్యను 68కి తీసుకొచ్చారు. పోర్టల్, యాప్‌లో 68 రకాల వస్తువులతో చెక్ లిస్టు అందుబాటులో ఉంచుతారు. ఆయా పాఠశాలల్లో ఉన్న అవసరాలకు తగ్గట్టుగా ఆ లిస్టు మారుతుంది. వాటిలో ఫ్యాన్లు, కంప్యూటర్లు, ల్యాబ్స్‌లో అవసరమైన పరికరాలు, బెంచీలు, కుర్చీలు, తాగునీటికి అవసరమైన వస్తువులు, ఇతర అన్ని రకాల అవసరాలతో ఆ జాబితా రూపొందిస్తున్నారు. అందులో దాతలు ఏది కావాలంటే అది ఎంపిక చేసుకుని ఆ పాఠశాల అడ్రస్‌తో నేరుగా పాఠశాలకు డెలివరీ చేయొచ్చు. లేదంటే ఆయా వస్తువులకు ఎంత వ్యయం అవుతుందనేది పోర్టల్‌లో కనిపిస్తుంది. పేమెంట్ గేట్‌వే ద్వారా ఆ మొత్తాన్ని నగదు రూపంలో పంపొచ్చు. అలా పంపితే దానిని ఎలా వినియోగించారు? ఎలాంటి వస్తువులు కొనుగోలు చేశారు? అనేది దాతలకు తిరిగి వాట్సాప్‌లో ఫొటోలు, సమాచారం పంపుతారు. ఒక పాఠశాలలో ఒక అవసరం తీరిపోతే జాబితా నుంచి దానిని తొలగిస్తారు. కొత్త అవసరాలు ఏర్పడినప్పుడు తిరిగి ఏం అవసరమో జాబితాలో చేరుస్తారు.

పూర్వ విద్యార్థులు మమేకమయ్యేలా..

కేవలం విరాళాలు ఇవ్వడమే ప్రధాన ఉద్దేశం అని కాకుండా చదువుకున్న బడులకు పూర్వ విద్యార్థులు చేయూతను అందించడం ద్వారా వారిని సొంత బడులతో మమేకం చేసేలా ఈ కార్యక్రమం చేపడుతున్నారు. చాలా మంది పూర్వ విద్యార్థులకు చదువుకున్న బడులకు ఏదొక సాయం చేయాలని మనసులో ఉన్నా అక్కడకు వెళ్లడం వీలుపడక, సమయం లేక దూరమైపోతున్నారు. వెబ్ పోర్టల్ ద్వారా అయితే ఎక్కడున్నా వారికి నచ్చిన మేరకు సాయం చేసే వీలు కలుగుతుంది. చిన్న మొత్తం పెద్ద మొత్తం అనే భావన లేకుండా ఎంతైనా సరే వారి పేరుతో ఆన్‌లైన్‌లోనే బడులకు పంపొచ్చు.

పోర్టల్ ద్వారా డెలివరీలో చిక్కులు

తొలుత రూపొందించిన ప్రణాళిక ప్రకారం కొత్తగా ఏర్పాటుచేయబోతున్న పోర్టల్ నుంచి నేరుగా అమెజాన్ ఈకామర్స్ వెబ్‌సైట్‌కు అనుసంధానం చేయాలని భావించారు. ఏదైనా పాఠశాలను ఎంపిక చేసుకుని దానిపై క్లిక్ చేసి డెలివరీ ఆప్షన్ ఎంటర్ చేస్తే అది అమెజాన్‌కు కనెక్ట్ అవ్వాలని ప్రయత్నించారు. అయితే అమెజాన్ పోర్టల్ అందుకు అంగీకరించడం లేదు. నేరుగా తమ వెబ్‌సైట్‌లోకే వచ్చి ఏదైనా ఆర్డర్ పెట్టాలని సూచించింది. దీంతో ఆయా పాఠశాలల చిరునామాల ద్వారా ఆర్డర్ పెట్టే విధానం తీసుకొస్తున్నారు. అంటే ఆయా పాఠశాలల్లో ఏది అవసరమో చూసి.. ఏదైనా ఈకామర్స్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఆ పాఠశాల చిరునామాకు డెలివరీ అయ్యేలా ఆర్డర్ పెట్టొచ్చు. దాతలు వస్తువుల రూపంలో కాకుండా నేరుగా నగదును విరాళంగా ఇవ్వాలనుకుంటే సులభంగా కొత్త పోర్టల్ ద్వారా ఎంత చిన్న మొత్తమైనా పంపొచ్చు. త్వరలో పోర్టల్‌ను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు చూపించి అవసరమైన మేరకు మరిన్ని మార్పులు చేసి ఆ వెంటనే ప్రారంభించేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఆ తర్వాత యాప్‌ను తీసుకురావాలని భావిస్తున్నారు

# మెడికల్ కార్పొరేషన్‌లో తవ్వేకొద్దీ అక్రమాలు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 11:** ఏపీ మెడికల్ కార్పొరేషన్‌లో తవ్వేకొద్దీ అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా రూ.340 కోట్ల టెండర్ డాక్యుమెంట్ బయటికి వచ్చింది. శుక్రవారం ఢిల్లీకి చెందిన అస్మదీయ కంపెనీకి దాన్ని అప్పగించేశారు. ఈ వారంలో టెండర్ పిలిచేందుకు కార్పొరేషన్‌లో డ్రగ్స్ విభాగం అధికారులు సిద్ధమయ్యారు. టెండర్ డాక్యుమెంట్ సిద్ధం చేశారు. దీన్ని కార్పొరేషన్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడమే తరువాయి. ఈలోగా డాక్యుమెంట్ ఢిల్లీకి చెందిన కంపెనీ చేతికి వెళ్లిపోయింది. డాక్యుమెంట్ బహిర్గతం కావడంతో సప్లయిర్స్ షాకవుతున్నారు. సప్లయిర్స్ వాట్సాప్ గ్రూపుల్లో ఇది సర్క్యులేట్ అవుతోంది. ఢిల్లీకి చెందిన కంపెనీ ప్రతినిధులు అన్ని మ్యానుఫ్యాక్చరర్ కంపెనీలను సంప్రదించి.. 'మీ కంపెనీకి సంబంధించిన ప్రాజెక్టులు ఏపీ మెడికల్ కార్పొరేషన్‌కు సరఫరా చేస్తాం. ధర ఎంత తగ్గిస్తారు' అంటూ బేరాలు మాట్లాడుకుంటున్నారు. పైగా టెండర్ డాక్యుమెంట్‌ను చూపించి ఇందులో ఏమైనా స్పెసిఫికేషన్స్ మార్చాలన్నా తమకు క్షణంలో పని అని, తాము ఏపీలో ఏదైనా చేయగలమని బహిరంగంగానే చెబుతున్నారు. ఈ కంపెనీ ఢిల్లీ డీల్స్ అధికారికి, డ్రగ్స్ విభాగంలోని చిరుద్యోగికి అస్మదీయ కంపెనీ. డాక్యుమెంట్ బహిర్గతం కావడంతో టెండర్ నిబంధనలు బయటికి వచ్చేశాయి. కార్పొరేషన్ అధికారులు తమ పర్సంటేజ్‌ల కోసం పారదర్శకతకు నీళ్లు వదిలేస్తున్నారు.

118 సర్జికల్స్ లిస్ట్ బయటికి

బహిర్గతమైన టెండర్ డాక్యుమెంట్ 118 సర్జికల్స్ ఐటమ్స్‌కు సంబంధించినది. మెడికల్ కార్పొరేషన్ ప్రతి రెండేళ్లకు ఒకసారి అవసరమైన సర్జికల్ లిస్ట్‌ను సిద్ధం చేస్తుంది. ఆ లిస్ట్‌లో ఉన్న సర్జికల్ ఐటమ్స్‌కు సంబంధించిన రెండేళ్ల రేటు కాంట్రాక్ట్ కోసం టెండర్లు ఆహ్వానిస్తుంది. కాంట్రాక్ట్ పొందిన కంపెనీలు మాత్రమే వాటిని సరఫరా చేయాలి. కార్పొరేషన్ అధికారులు ప్రతి ఏటా దాదాపు రూ.170 కోట్ల విలువైన సర్జికల్ ఐటమ్స్ కొనుగోలు చేస్తారు. రెండేళ్లకు దాదాపు రూ.340 కోట్ల విలువైన సర్జికల్ ఐటమ్స్ కొనుగోలుకు పీవోలు ఇస్తారు. రెండేళ్ల రేటు కాంట్రాక్ట్ కోసం పిలిచిన టెండర్లలో రెండు, మూడు సర్జికల్ ఐటమ్స్‌కు సంబంధించి ఎల్ 1 వచ్చినా చాలని చాలా కంపెనీలు ఎదురుచూస్తుంటాయి. ఒక్కసారి కాంట్రాక్ట్ వస్తే దాదాపు రూ.5–6 కోట్ల విలువైన ఆర్డర్లు వస్తాయి. తొలి నుంచి ఢిల్లీ కంపెనీతో లావాదేవీలు జరుపుతున్న కార్పొరేషన్ అధికారులు ఆ కంపెనీకి ఏడాదికి దాదాపు రూ.30–40 కోట్ల ఆర్డర్లు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. పర్సంటేజ్‌లు ఎక్కువ ఇచ్చే కంపెనీ కావడంతో అధికారులకు భారీగా ముడుతుంది. కాబట్టి టెండర్ డాక్యుమెంట్‌ను ముందుగానే ఆ కంపెనీకి అప్పగించేశారు. ఆ కంపెనీ



సాధ్యమైనన్ని సర్జికల్ ఐటమ్స్‌ను టెండర్‌లో కోట్ చేసుకుని, రేటు కాంట్రాక్ట్‌లోకి తీసుకువచ్చే విధంగా ప్లాన్ చేశారు. అస్మదీయ కంపెనీ చేతికి ఇప్పటికే అనేక సార్లు టెండర్ డాక్యుమెంట్లు అప్పగించినట్లు తెలుస్తోంది.

ఆరేడు నెలలుగా ఇదే తంతు

ఏ శాఖలో అయినా టెండర్ డాక్యుమెంట్లను అత్యంత గోప్యంగా ఉంచుతారు. వాటిని బహిర్గతం చేయడం వల్ల పారదర్శకత లోపించడంతో పాటు కొన్ని కంపెనీలకు మేలు జరిగే అవకాశముంది. కానీ మెడికల్ కార్పొరేషన్‌లో అంతా రివర్స్. కార్పొరేషన్ అధికారులు కొన్ని కంపెనీలకు మేలు చేసేందుకు ఉద్దేశపూర్వకంగానే అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికే మెడికల్ కార్పొరేషన్‌లో అవినీతిపై కోకోల్లలుగా కథనాలు వస్తున్నాయి. అక్రమాలపై సీఎంవో ప్రత్యేక నిఘా పెట్టింది. అధికారుల పనితీరుపై అంతర్గత విచారణలు నడుస్తున్నాయి. అయినా అధికారులు ఎవరు ఏమైనా చేసుకోనీ తమ పని తమదే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. మెడికల్ కార్పొరేషన్ ఏ టెండర్ పిలిచినా ఢిల్లీ డీల్స్ అధికారి అస్మదీయ కంపెనీ చేతికి డాక్యుమెంట్లు ముందే వెళ్లిపోతున్నాయి. దీంతో కంపెనీ ప్రతినిధులు వైద్య పరికరాల తయారు చేసే కంపెనీలతో ముందస్తుగానే ఒప్పందాలు చేసుకుంటున్నారు. మరోవైపు మ్యానుఫ్యాక్చరర్ కంపెనీలతో చర్చల సందర్భంగా ఏదైనా స్పెసిఫికేషన్స్ మార్చాల్సి వస్తే.. కంపెనీ ప్రతినిధులు వెంటనే కార్పొరేషన్ అధికారులను సంప్రదిస్తున్నారు. అధికారులు వెంటనే మార్చేసి కంపెనీ కోరిన విధంగా టెండర్ డాక్యుమెంట్లు సిద్ధం చేస్తున్నారు. గత ఆరేడు నెలలుగా ఇదే తంతు జరుగుతోంది. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

## వివిధ రకాల కాంట్రాక్టులు, కంపెనీల్లో ఉద్యోగాల కోసం యాజమాన్యాలపై ఒత్తిళ్లు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 11:** పరిశ్రమ నిర్మాణం మొదలైన నాటి నుంచి ఉత్పత్తి పారంభం అయ్యే వరకు ఆయా యాజమాన్యాలను రాజకీయ నేతల ముసుగులో దళారులు అడ్డగోలుగా దోచుకుంటున్నారు. భూమి చదును, గ్రావెల్/ మట్టి సరఫరా, మెటీరియల్ రవాణా, శ్రామికుల సరఫరా, ట్రాన్స్‌పోర్టు, తదితర వాటికి సంబంధించి ఆయా కంపెనీలపై ఒత్తిడి తీసుకువచ్చి కాంట్రాక్టులు దక్కించుకుంటున్నారు. జిల్లాలో విస్తృతంగా పరిశ్రమలు, కంపెనీలు ఏర్పాటవుతున్న ప్రస్తుత తరుణంలో ఇటువంటి వారి ఆగడాల వద్ద యాజమాన్యాలు ఇబ్బంది పడే పరిస్థితులు నెలకొన్నాయి.

అచ్యుతాపురం, పరవాడ పారిశ్రామిక ప్రాంతాల్లో వివిధ రకాల పరిశ్రమలు 120కిపైగా వరకు ఉన్నాయి. ఇందులో 85 వరకు ఫార్మా కంపెనీలే ఉన్నాయి. మరో ఎనిమిది ఫార్మా కంపెనీలు నిర్మాణ దశలో ఉన్నాయి. పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగిన నాటి నుంచి అందులో ఉత్పత్తి ప్రారంభం అయ్యేవరకు కార్మికులు, వాహనాలు, భవన నిర్మాణ సామగ్రి, వివిధ రకాల వస్తువులు అవసరం అవుతాయి. సహజంగా యాజమాన్యాలు సముచిత ధరకు సరఫరా చేసే వారిని ఎంచుకుంటారు. కానీ అచ్యుతాపురం, పరవాడ పారిశ్రామిక ప్రాంతాల్లో కొంతమంది రాజకీయ నాయకులు (ఏ పార్టీ అధికారంలో వుంటే వారు..) దళారులు అవతారం ఎత్తుతున్నారు. అన్ని పనులు తమకే అప్పగించాలని, తాము నిర్ధారించిన ధర చెల్లించాలని, లేకపోతే ఇబ్బందులు తప్పవని హెచ్చరించడం చాలా కాలం నుంచి సాగుతున్నది. కంపెనీల యాజమాన్యాలను బెదిరించి చిన్నపాటి నిర్మాణ పనులు, కూలీల సరఫరా, సిబ్బంది రవాణా, మెటీరియల్ సరఫరా వంటి వాటి టెండర్లను బలవంతంగా చేజిక్కించుకుంటున్నారు.



## చనిపోయిన టమోటా మొక్కలు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 11:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో టమోటా పంటపై ప్రస్తుతం ఎల్‌నీనో ప్రభావం తీవ్రంగా ఉంది. ఈ సీజన్‌లో చిత్తూరు, కర్ణాటక, ఉమ్మడి అనంతపురం జిల్లాలో రైతులు వంద హెక్టార్లలో టమోటా సాగు చేయనున్నట్లు అంచనా. ఫిబ్రవరి 15 నుంచి మొదటి విడత, మార్చి ఒకటి నుంచి 15వ తేదీ వరకూ రెండో విడత, ఏప్రిల్ 15వ తేదీలోపు మూడో విడత, మే మొదటి వారంలో నాలుగో విడతలో మొక్కలు నాటడం మొదలుపెడతారు. ఫిబ్రవరిలో నాటిన పంట ప్రస్తుతం మార్కెట్‌లో మంచి ధర పలుకుతోంది. రెండో విడతగా నాటిన పంట పూత, పిందె దశలో ఉంది. మూడో విడత ఏప్రిల్‌లో నాటిన మొక్కలు ఎండల ప్రభావంతో చనిపోతున్నాయి.అధిక ఉష్ణోగ్రతలతో మాడిపోతున్న మొక్కలు

ఈ సీజన్‌లో ఎండలు 25 డిగ్రీలకు లోపల ఉంటేనే మంచి దిగుబడులు వస్తాయి. ప్రస్తుతం ఎల్‌నీనో ప్రభావంతో 37 నుంచి 40 డిగ్రీలను తాకుతుండటంతో మొక్కలు నిలువునా మాడిపోతున్నాయి. దీంతో రైతులు తిరిగి అదే సాలుపై పక్కనే ప్లాస్టిక్ కవర్‌కు రంధ్రం పెట్టి మరో మొక్క నాటుతున్నారు. ఇలా మూడో విడతలోని పంటకు మూడు నుంచి నాలుగు సార్లు మొక్కలు పెడుతున్నారు. ఇలా ఒకే పంటలో విడతల వారీగా చనిపోయిన మొక్కస్థానంలో పక్కనపక్కనే నాటడం రైతుకు అదనపు భారంగా మారింది. మొదట్లో నాటే మొక్క రూ.1.50 ఉండగా, రెండోసారి మొక్క రూ.2 కొనగోలు చేయాల్సివస్తోంది. పైగా ఒకే పంటలో నాలుగు రకాల మొక్కల సైజుతోపాటు దిగుబడులు కూడా అదే విధంగా ఉండనున్నాయి. మొక్క ఉన్నా లేకున్నా డ్రిప్ నీటితోపాటు మందులు కూడా వేస్తున్నారు.

అదనపు ఖర్చు

ఎకరా నేలలో మొక్కలు నాటడానికి రూ.28వేల నుంచి రూ.30వేలు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఎకరా సాగుకు అయ్యే రూ.2లక్షలకు ఇది అదనపు భారంగా మారుతోంది. భూమి, ప్లాస్టిక్ కవర్ నుంచి వచ్చే వేడిని అధిగమించేందుకు మొక్కకు మొదలు భాగంలో ప్లాస్టిక్ కప్పు, పైభాగంలో మందులు పిచికారి చేస్తున్నారు. కొందరు రైతులు భూమిలో ఒకేసాలుపై రెండు వరుసల్లో మొక్కలు నాటారు. పైగా నారుకు డిమాండ్ రైతులకు కష్టాలు తప్పడం లేదు.

ఎండలకు చనిపోవడం ఇదే మొదటిసారి

నేను 30 ఏళ్లుగా టమోటా సాగు చేస్తున్నా. ఎండలతో మొక్క మొదలు మొత్తబడి చనిపోవడం ఫస్ట్ చూస్తున్నా. ఏప్రిల్ 15వ తేదీ నాటిన మొక్కలు పూర్తిగా ఎండిపోయాయి. నాలుగోసారి నాటడానికి 5వేల మొక్కలు సిద్ధం చేసినా. రూ.30వేలు ఖర్చు అయింది.

– కె.వెంకటరమణారెడ్డి, మామిడిగుంతలపల్లె, మదనపల్లె మండలం

మొక్కలు దొరకడం లేదు

నేను 1.75 ఎకరాల్లో టమోటా వేశాను. చనిపోయిన మొక్కల స్థానంలో ఇప్పటికే మూడుసార్లు నారు నాటాను. మొక్కలు చాలా డిమాండ్‌గా ఉన్నాయి. ఎక్కడా దొరకడం లేదు. మొక్కకు రూ.3 ఇస్తామన్నా లేవు.

## మొఘల్ చెరువు సుందరీకరణకు చర్యలు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 11:** నూజివీడు పురపాలక సంఘంగా ఏర్పడి 43 ఏళు గడిచింది. అయినా ప్రధాన వీధుల్లో ఎలాంటి మార్పు లేదు. పట్టణంలో ప్రధాన రోడ్లు ఇరుకుగా ఉండడం పెరిగిన ట్రాఫిక్‌తో పట్టణవాసులు ఇబ్బందులు పడుతున్నారు. రెండుసార్లు ప్రధాన వీధుల విస్తరణకు గత పాలకులు ప్రయత్నించినా ఓట్లు రాజకీయంతో విస్తరణ సాధ్యపడలేదు. నూజివీడు చుట్టు పక్కల ఉన్న ప్రధాన పంచాయతీలైన హను మాన్ జంక్షన్, విస్సన్నపేట, తిరువూరులలో మాత్రం ప్రధాన వీధులను ఇప్పటికే డివైడర్లు ఏర్పాటు చేసి విస్తరణ జరిపారు.

విస్తరణ పనులు

నూజివీడు పట్టణ జనాభా దాదాపు లక్ష జనాభా ఉంది. ఎట్టకేలకు ప్రధాన వీధుల విస్తరణకు శ్రీకారం జరిగింది. మంత్రి పార్థసారథి తన ఎన్నికల ప్రచారంలో భాగంగా ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రధాన వీధుల విస్తరణ జరిపి నూజివీడు పట్టణాన్ని మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దుతానని వాగ్దానం చేశారు. ఆ మేరకు అమలులో భాగంగానే నూజివీడు ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర నుంచి పెట్రోల్ బంక్ సెంటర్ వరకు రహదారి విస్తరణ జరిపి డివైడర్‌ను ఏర్పాటు చేయడానికి పనులు ప్రారంభించారు. ఈప్రాంతం వరకు ప్రభుత్వ భూమి ఉంది. మొగల్ చెరువు వద్ద గల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురై వివిధ షాపులు నిర్మించబడి ఉన్నాయి. వీటిని ఖాళీ చేయించి ఆ ప్రాంతంలో పురపాలక సంఘం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి అక్రమణదారులకే అద్దెకు ఇవ్వడానికి మంత్రి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు ఆక్ర మణదారులను ఒప్పించారు. అయితే ఈ నిర్మాణం వల్ల పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఉపయోగ పడదు. అసలు ట్రాఫిక్ సమస్య పెట్రోల్ బంక్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు, చిన్న గాంధీ బొమ్మ సెంటర్ నుంచి పెద్ద చెరువు కళింగ వరకు రహదారిని విస్తరించి డివైడర్లను ఏర్పాటు చేసినప్పుడే ట్రాఫిక్ సమస్యకు కొంత వరకు పరిష్కారం లభిస్తుంది. ఈప్రాంతం అంతా కమర్షియల్ ప్రాంతం కావడంతో రహదారికి రెండు వైపులా భూసేకరణ జరపాలంటే నిబంధనల ప్రకారం అధిక వ్యయం అవుతుంది. సుమారు మూడు న్నర కిలోమీటర్ల వరకు రహదారి విస్తరణను జరిపినప్పుడే పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఒక కొలిక్కి వస్తుంది. ఈ దిశగా మొదటి ఫేజ్‌లో భాగంగా ఎన్టీఆర్ సర్కిల్ నుంచి పెట్రోల్ బంక్ వరకు డివైడర్‌తో రహదారి విస్తరణ జరపడానికి మంత్రి సారథి ప్రభుత్వాన్ని ఒప్పించారు.

మొఘల్ చెరువు సుందరీకరణకు చర్యలు

ప్రస్తుతం జరుగుతున్న రహదారి విస్తరణ పక్కనే ఉన్న మొగల్ చెరువులోకి పట్టణంలోని ప్రధాన డ్రెయిన్‌ల నుంచి మురుగునీరు చేరు తోంది.

# సినిమా



## నయనతార కామెంట్స్..

సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేసింది హీరోయిన్ నయనతార. తక్కువ సమయంలోనే తనకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకున్న ఆమె.. ఇప్పుడు తెలుగు ప్రేక్షకులకు లేడీ సూపర్ స్టార్ గా సుపరిచితమే.తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో దాదాపు 75కు పైగా చిత్రాల్లో నటించారు. 2023లో షారుఖ్ ఖాన్ సరసన 'జవాన్' సినిమాతో హిందీ చిత్రసీమలోకి అడుగుపెట్టారు. ప్రస్తుతం సౌత్ ఇండియాలో అత్యధిక పారితోషికం తీసుకునే నటీమణులలో ఒకరిగా మారింది. ఇప్పుడు ఆమె ఒక్కో సినిమాకు సుమారు రూ.10-15 కోట్లు తీసుకుంటున్నట్లు సమాచారం. స్టార్ హీరోలతో కలిసి నటించిన ఆమె.. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో రవితేజ, ప్రభాస్‌లతో తనకున్న అనుబంధం గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. వారిద్దరితో తన స్నేహం, పని అనుభవాలు, వ్యక్తిత్వ లక్షణాలను వివరిస్తూ, పరిశ్రమలో సహోద్యోగులతో తనకున్న ప్రత్యేక అనుబంధాన్ని వెల్లడించారు.రవితేజతో తన స్నేహం గురించి మాట్లాడుతూ, ఒకప్పుడు రవితేజ తనకు చాలా మంచి స్నేహితుడని, బెస్ట్ ఫ్రెండ్స్‌లో ఒకరని పేర్కొన్నారు. ప్రస్తుతం వ్యక్తిగత పనుల వల్ల తరచుగా కలవలేకపోతున్నా, వారిద్దరి మధ్య స్నేహబంధం ఇప్పటికీ అలాగే ఉందని తెలిపారు. రవితేజ తన వృత్తిపరమైన బాధ్యతలతో బిజీగా ఉండగా, తాము కూడా తమ పనుల్లో నిమగ్నమై ఉండటంతో వారు కలుసుకోవడం తగ్గిందని వివరించారు. ఈ దూరం వారి స్నేహాన్ని తగ్గించలేదని, కేవలం టచ్‌లో లేకపోవడం మాత్రమే అని స్పష్టం చేశారు. రవితేజ, తాము హిందీలో మాట్లాడుకునే విచిత్రమైన అలవాటును కూడా గుర్తుచేసుకున్నారు. రవితేజ బాలీవుడ్ సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్ పెద్ద అభిమాని కావడం వల్లే ఇది జరిగిందని, ఆయన హిందీ డైలాగులు అద్భుతంగా చెబుతారని, చాలా బాగా మాట్లాడుతారని ప్రశంసించారు. కలిసి పనిచేయడం మొదలుపెట్టినప్పటి నుంచి ఈ హిందీ సంభాషణ అలవాటు కొనసాగిందని, అది ఇప్పటికీ అలాగే ఉందని తెలిపారు. రవితేజతో చాలా సినిమాలలో కలిసి పనిచేసిన అనుభవం ఉందని కూడా పేర్కొన్నారుఅదేవిధంగా, ప్రభాస్‌తో తన అనుబంధం గురించి మాట్లాడుతూ, ప్రభాస్ చాలా స్వీట్ అని, ఆయన వ్యక్తిత్వం ఒక పిల్లాడిలా ఉంటుందని అన్నారు. ఆయనతో కలిసి పనిచేసిన రోజుల్లో, ప్రభాస్ పూర్తి అల్లరి పిల్లాడిలా సెట్‌లో అటూ ఇటూ గెంతుతూ, జోకులు వేస్తూ సరదాగా గడిపేవారని గుర్తుచేసుకున్నారు. ఆయన ఎప్పుడూ నవ్వుతూ, చలాకీగా ఉంటూ సెట్‌లో సరదా వాతావరణాన్ని సృష్టించేవారని వివరించారు. ఇప్పుడు ప్రభాస్ పాన్-ఇండియా స్టార్‌గా ఎదగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆయన అంత పెద్ద స్టార్‌గా మారడం తనకు చాలా ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు.



## పొరబాటున ముట్టుకున్నారో మటాషంతే!

మామిడి పండ్లు సాధారణంగా ఆరోగ్యానికి మేలు చేసేవే. అందుకే పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఎంతో ఇష్టంగా తింటుంటారు. అయితే కొంత మందికి మామిడి పండ్లు తినడం ప్రమాదకరమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నోటి అలెర్జీ సింగ్రోమ్, మధుమేహం, జీర్ణ సమస్యలు వంటి పలు ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మామిడి పండ్లను వైద్యాల సలహా మేరకు మాత్రమే తీసుకోవాలి. ఎందుకంటే..

నోటి అలెర్జీ సింగ్రోమ్

కొంతమందికి పుప్పొడి అలెర్జీ ఉంటుంది. అంటే మామిడి పండ్లు తిన్న తర్వాత వారి నోరు దురదగా అనిపించడం, బొబ్బలు, గొంతు నొప్పి, పెదవుల సమస్యలు వస్తాయి. పుప్పొడి అలెర్జీ ఉన్నవారు మామిడి పండు తినే ముందు నిపుణుడిని సంప్రదించాలి. ఒకవేళ పొరపాటున తింటే చర్మం దురద, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగే అవకాశం ఉంది. అందువల్ల ఈ సమస్య ఉన్నవారు మామిడి పండ్లకు, మామిడి చెట్లకు దూరంగా ఉండాలి.

మధుమేహం

మామిడి పండ్లలో సహజ చక్కెరలు, కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు మామిడి పండ్లు తింటే వారి రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరిగే అవకాశం ఉంది. అందువల్ల, వారు మామిడి పండ్లను తక్కువ పరిమాణంలో, సరైన సమయంలో తినడం ఉత్తమం. ఒకవేళ మీకు మామిడి పండ్లను ఎక్కువగా తినాలనిపిస్తే తప్పకుండా వైద్యుడి సలహా మేరకు మాత్రమే తీసుకోవాలి.జీర్ణ సమస్యలు

జీర్ణ సమస్యలు ఉన్నవారు మామిడి పండ్ల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇలాంటి సమస్యలతో బాధపడేవారు ఏమి తిన్నా వారికి గ్యాస్ట్రైటిస్ వస్తుంది. వారు ఇరిటబుల్ బవెల్ సింగ్రోమ్‌తో బాధపడతారు. తీపి పదార్థాలు తినడం వల్ల కడుపులో అసౌకర్యం కలుగుతుంది. వారు కడుపు ఉబ్బరం, గ్యాస్, విరేచనాలతో కూడా బాధపడతారు. అందువల్ల ఈ సమస్యలు ఉన్నవారు మామిడి పండ్లకు దూరంగా ఉండటం మంచిది.

మెడిసిన్‌తో ప్రతిచర్యలు

మామిడి పండ్లలో ఫ్యూరనోకౌమరిన్స్ అనే పదార్థాలు ఉంటాయి. ఇది కాలేయ సమస్యలు ఉన్నవారికి లేదా ఇతర అనారోగ్య సమస్యలకు మందులు తీసుకుంటున్న వారికి



ఇబ్బంది కలిగించవచ్చు. మీరు ఏవైనా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు మందులు వాడుతున్నట్లయితే, మామిడి పండ్లు తినే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. ఎక్కువగా మామిడిపండ్లు తినడం వల్ల కడుపులో అసౌకర్యం కలగవచ్చు. గ్యాస్ కలిగించే ఆహార పదార్థాలతో పాటు మామిడిపండ్లు తినడం వల్ల తీవ్రమైన కడుపు సమస్యలు వస్తాయి. కాబట్టి, ఒకేసారి ఎక్కువగా మామిడిపండ్లు తినవద్దు. కానీ మీరు వాటి రసం తీసి తాగవచ్చు. చక్కెర లేకుండా కేవలం రసం తాగడం మంచిది కాదు. మీకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే మామిడిపండ్లు తినాలా వద్దా అనే దాని గురించి వైద్యుడి సలహా మేరకు మాత్రమే తీసుకోవాలి.

గమనిక: ఇక్కడ అందించిన సమాచారం, పరిష్కారాలు సాధారణ జ్ఞానంపై ఆధారపడి ఉన్నాయి. మేము వాటిని ఆమోదించడం లేదు. దయచేసి వాటిని అనుసరించే ముందు వైద్య నిపుణుడిని సంప్రదించండి.

## ఈ సమ్మర్‌లో కూల్‌గా ఉండాలంటే ఇవే బెస్ట్ డ్రింక్స్!



దేశంలో రోజుకు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతోంది. దీంతో పిల్లలు, పెద్దలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అయితే, ఎంత వేడి ఉన్నా, శరీర ఉష్ణాన్ని నియంత్రించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. ముఖ్యంగా వేసవి సెలవులలో పిల్లలు మధ్యాహ్న వేళల్లో విశ్రాంతి లేకుండా ఆటల్లో మునిగిపోతుంటారు కాబట్టి, వారిని సరైన విధంగా ప్రోత్సహించి కొంత విశ్రాంతి తీసుకునేలా చూడాలి. వేసవిలో అధిక స్వేదం కారణంగా శరీరంలోని నీటి శాతం వేగంగా తగ్గిపోతుంది. నీరు దాహం తీర్చడానికి అత్యవసరమైనదైనా, తీవ్రమైన ఎండల్లో శరీరాన్ని చల్లగా ఉంచేందుకు సహజమైన, ఆరోగ్యకరమైన పానీయాలు ఎంతో ఉపయుక్తం. వేడి గాలులు, ఉక్కపోత మధ్యాహ్నాలను తట్టుకోవడానికి ఇలాంటి పానీయాలు చల్లదనాన్ని, ఆహ్లాదాన్ని ఇస్తాయి.దక్షిణ భారతదేశంలో వేసవికాలంలో లభించే అనేక సహజ ఆహారాలు, పానీయాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. మన అమ్మమ్మలు, తల్లులు అనాదిగా ఉపయోగిస్తున్న ఈ సంప్రదాయ పానీయాలు శరీరాన్ని చల్లబరచడంలో సహాయపడతాయి. ఇంట్లో సులభంగా తయారు చేసుకునే కొన్ని పానీయాలు, అలాగే ప్రయాణంలో కూడా ఉపయోగపడే కొన్ని పానీయాలు గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

కొబ్బరి నీరు: తాజా కొబ్బరి నీరు వేసవికి అత్యుత్తమ సహజ పానీయం. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు శరీర ఉష్ణాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. సాదాగా లేదా కొద్దిగా పండ్ల రసాలతో కలిపి తీసుకుంటే మరింత ఆహ్లాదకరంగా ఉంటుంది.

చెరుకు రసం: శతాబ్దాలుగా సహజ ఆరోగ్య పానీయంగా చెరుకు రసం వినియోగంలో ఉంది. ఖనిజాలు, పోషకాలు సమృద్ధిగా ఉండే ఇది శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. నిమ్మరసం లేదా అల్లం కలిపితే రుచి మరింత మెరుగవుతుంది.

పుచ్చకాయ రసం: వేసవిలో అత్యంత ప్రజాదరణ పొందిన పండు పుచ్చకాయ. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేసి తక్షణ తేజస్సును ఇస్తుంది. దాహాన్ని తగ్గించడంలో ఇది చాలా ప్రభావవంతం.

నిమ్మరసం: చల్లని నీటిలో నిమ్మరసం, కొద్దిగా ఉప్పు, పంచదార కలిపి తీసుకుంటే ఇది ఉత్తమ వేసవి పానీయం అవుతుంది. ఇది శరీరాన్ని చల్లగా ఉంచడమే కాకుండా ఉత్సాహాన్ని కూడా పెంచుతుంది.

జల్జీరా: వేయించిన జీలకర్ర పొడి, నల్ల ఉప్పు కలిపి తయారు చేసే ఈ పానీయం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వేసవిలో అలసట తగ్గించడానికి ఇది మంచి ఎంపిక.

కాంజి: నల్ల క్యారెట్ లేదా బీట్‌రూట్‌తో తయారు చేసే ఈ సంప్రదాయ పానీయం ప్రోబయోటిక్ గుణాలతో ప్రసిద్ధి. ఇది జీర్ణ ఆరోగ్యానికి చాలా మంచిది.

జిగర్తాండ: కొన్ని ప్రాంతాల్లో ప్రసిద్ధమైన ఈ తీపి పానీయం పాలు, ఐస్‌క్రీమ్, ఫలూదాతో తయారవుతుంది. వేసవిలో తీపి కోరికను తీర్చే ప్రత్యేక పానీయం ఇది.

నన్నారి షర్బత్: నన్నారి వేర్లతో తయారయ్యే ఈ సిరప్ శరీరాన్ని చల్లబరచడంలో చాలా ప్రభావవంతం. ఐస్‌తో కలిపి తీసుకుంటే మరింత ఆహ్లాదకరంగా ఉంటుంది.

మజ్జిగ: పెరుగుతో తయారయ్యే మజ్జిగ జీర్ణక్రియకు అత్యంత మంచిది. జీలకర్ర, అల్లం లేదా మిరపకాయలతో కలిపి తీసుకుంటే రుచి, ఆరోగ్యం రెండూ లభిస్తాయి.

రాగి మజ్జిగ: రాగిపిండి కలిపిన మజ్జిగ పోషక విలువలు అధికంగా ఉండే ఆరోగ్యకరమైన పానీయం. ఇది వేసవిలో శక్తిని అందిస్తుంది.

లస్సీ: తీపి లేదా మామిడి రుచిలో లభించే లస్సీ వేసవిలో ఎంతో ఇష్టపడే పానీయం. ఇది శరీరాన్ని చల్లబరచడంలో సహాయపడుతుంది.

థిక్ షేక్: పూర్తిగా పాలు ఆధారంగా తయారయ్యే థిక్ షేక్ ఈ వేసవిలో శక్తినిచ్చే, రుచికరమైన పానీయం. స్నాక్స్‌తో కలిపి తీసుకుంటే మరింత తృప్తికరంగా ఉంటుంది.

ఇలా వేసవిలో సహజమైన, సంప్రదాయ పానీయాలను ఉపయోగించడం ద్వారా శరీరాన్ని చల్లగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

## గుజరాత్ టైటాన్స్‌తో కీలక పోరుకు రెడీ..


: ప్లేఆఫ్ రేసును నిర్ణయించడంలో ఈ మ్యాచ్ అత్యంత కీలకం కానుంది. సీజన్ ప్రారంభంలో తడబడినప్పటికీ, వరుస విజయాలతో కోలుకున్న శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని గుజరాత్ టైటాన్స్ ప్రస్తుతం మెరుగైన స్థితిలో కనిపిస్తోంది. రాజస్థాన్ రాయల్స్‌పై 77 పరుగుల భారీ విజయం వారిని పాయింట్ల పట్టికలో మూడవ స్థానానికి చేర్చింది. ప్రస్తుతం టాప్-3 జట్లు చెరో 14 పాయింట్లతో సమానంగా ఉండటంతో, నెట్ రన్ రేట్ ప్లేఆఫ్ రేసులో నిర్ణయాత్మక అంశం కావచ్చు. అందుకే సన్‌రైజర్స్ తమ రన్ రేట్‌ను మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.పంజాబ్ కింగ్స్‌పై 235 పరుగుల భారీ స్కోరు సాధించి, 33 పరుగుల తేడాతో గెలిచిన హైదరాబాద్ సరైన సమయంలో ఫామ్‌లోకి వచ్చింది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్‌లతో కూడిన టాప్ ఆర్డర్ అత్యంత తుఫాన్ బ్యాటింగ్‌ను ప్రదర్శిస్తోంది. ఈ సీజన్‌లో ఇప్పటికే 8 సార్లు 200 పరుగుల మార్కును దాటిన, ప్రత్యర్థులకు వణుకు పుట్టిస్తోంది. కెప్టెన్ పాట్ కమిన్స్ రాకతో బౌలింగ్ విభాగం మరింత బలోపేతమైంది. ముఖ్యంగా శ్రీలంక పేసర్ ఇషాన్ మలింగ 16 వికెట్లతో టాప్-5 వికెట్ టేకర్లలో ఒకరిగా నిలిచి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు.

గుజరాత్ టైటాన్స్

గుజరాత్ జట్టు బలం వారి సమతుల్యత. శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ టాప్ ఆర్డర్‌లో స్థిరత్వాన్ని ఇస్తుండగా, జోస్ బట్లర్, వాషింగ్టన్ సుందర్ జట్టుకు లోతును జోడిస్తున్నారు. మహమ్మద్ సిరాజ్, కగిసో రబడాల వేగం.. రషీద్ ఖాన్ మాయాజాలంతో వారి బౌలింగ్ ఎటాక్ కూడా పటిష్టంగా ఉంది. ఆరంభంలో కంటే ప్రస్తుతం వారి బౌలర్లు క్రమశిక్షణతో కనిపిస్తున్నారు.

సవాళ్లు.. అతిగా దూకుడుగా ఆడే క్రమంలో త్వరగా వికెట్లు కోల్పోతే మిడిల్ ఆర్డర్ తడబడే అవకాశం ఉంది. ఫీల్డింగ్ కూడా మెరుగుపడాల్సి ఉంది.

టాప్ ఆర్డర్ విఫలమైనప్పుడు కేవలం ఫినిషర్లపైనే ఆధారపడటం వారి బలహీనతగా



మారింది. గతంలో భారీ ఓటములకు ఇదే కారణమైంది. మంగళవారం జరగబోయే ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ప్లేఆఫ్స్‌కు తమ మార్గాన్ని సుగమం చేసుకుంటుంది.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.